AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, నియోజకవర్గం ఇన్చార్జిలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
యం. ఈశ్వరయ్య గారు
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 272, చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 10-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




## ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్ న్యూస్..

- పోలవరం నిర్మాణానికి సంబంధించి 2,800 కోట్ల రూపాయలను విడుదల చేసింది
- నెల క్రితం 30,436 కోట్ల రూపాయల రెండో డీపీఆర్‌ను ఆమోదించింది కేంద్ర కేబినెట్
- వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 6,157 కోట్లు ఇస్తామన్న కేంద్రం
- 2004 తర్వాత దానిపై ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి

వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, భూ సేకరణకు చెల్లించాల్సిన బకాయిలు, నిర్వాసితుల పునర్నిర్మాణం ఖర్చు ఏటికేడు భారీగానే పెరుగుతూ ఉంది. మొదట్లో రూ. 18,257 కోట్లు, రెండో డీ పీ ఆర్ తయారు చేసింది 2018 లో అయితే అప్పుడు దాని అంచనా వ్యయం రూ. 30,436 కోట్లు. తర్వాత మళ్ళీ ఐదేళ్లు పూర్తి కావడం తో తాజాగా అది రూ. 60 వేల కోట్ల వరకు చేరి ఉంటుందని అంచనా.

అమరావతి : ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక భాగస్వామి కావడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులు చకచకా వచ్చేస్తున్నాయి.

## ట్రెండ్స్‌ను షేర్ చేస్తూ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేలా బీజేపీ ప్రయత్నిస్తోందా..?


2లో

- హర్యానా కౌంటింగ్.. ఈసీ వెబ్‌సైట్ అప్‌డేట్‌లో జాప్యంపై కాంగ్రెస్ ఫిర్యాదు
- తమదే గెలుపు అంటూ ధీమాగా ఉన్న కాంగ్రెస్‌కు హర్యానా ఫలితాలు షాక్
- ఉత్కంఠ భరితంగా సాగుతున్న పోరులో బీజేపీ విజయం దిశగా దూసుకెళ్తోంది

## ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదు : హర్యానాలో ఒక్క సీటూ రాకపోవడంపై కేజ్రీవాల్




హర్యానా ఎన్నికల ఫలితాలు గుణపాఠమన్న కేజ్రీవాల్

ఏ ఎన్నికలనూ తేలికగా తీసుకోవద్దన్న మాజీ సీఎం

ప్రతి ఎన్నిక... ప్రతి సీటు కూడా ఎంతో క్లిష్టమైనదని వ్యాఖ్య

ఢిల్లీ : ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, మిగతా..2లో

## జులానా నుంచి మాజీ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ గెలుపు




6 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచిన వినేశ్ ఫొగాట్

ప్రారంభంలో ఆధిక్యత ప్రదర్శించిన బీజేపీ అభ్యర్థి

ఏడో రౌండ్ నుంచి ఆధిక్యంలోకి వచ్చిన ఫొగాట్

ఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ రెజ్లర్ మిగతా..2లో

## అతిపెద్ద 3డి-ప్రింటెడ్ భవనం ప్రారంభం..ఎక్కడో తెలుసా?




షాబాజ్ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ KTG కృష్ణన్ ప్రారంభించారు

ప్రాజెక్ట్, సైనిక మౌలిక సదుపాయాలలో ఒక పెద్ద ముందడుగును వేయనుంది

నాణ్యమైన వసతి కల్పించడంతోపాటు గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం

## దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే: కేటీఆర్




- చిరుద్యోగుల చేతిలో డబ్బుల్లేక సరుకులు కొనలేకపోతున్నారన్న కేటీఆర్
- ఔట్ సోర్సింగ్ మొదలు గెస్ట్ లెక్చరర్స్ వరకు ఎవరికీ జీతాల్లేవన్న కేటీఆర్
- ఒకటో తేదీనే జీతాలు ఇస్తామన్న మాటలు ఎక్కడకు పోయాయని ప్రశ్న

# మూసీ మీద అంత మొండితనం ఎందుకు రేవంత్?

"అది విషతుల్యం. మురికిమయం అయిపోయింది

మూసీని సుందీకరించే విషయంలో ఇప్పటివరకు పాలకులు ఎన్నో ప్రయత్నాలు చేశారు

తాజా ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం గట్టి కమిట్ మెంట్ తో ఉన్నారు

మూసీ నిర్వాసితులకు రూ.10వేల కోట్లు ఇచ్చేందుకు సహకరించరా?



హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ తన ప్రసంగంలో భాగంగా మూసీ మీద.. దాన్ని మార్చే విషయంపై తనకున్న కమిట్ మెంట్ ను మరోసారి తన మాటలతో స్పష్టం చేశారు. మూసీ నది పేరును తమ పిల్లలకు పెట్టేలా ప్రక్షాళన చేస్తానని వ్యాఖ్యానించటం గమనార్హం.

హైదరాబాద్ : పాలకుడిగా ఉన్న వ్యక్తి ప్రతిష్ఠాత్మకంగా ఒక ప్రోగ్రాంను భావించిన తర్వాత.. దాని నుంచి వెనక్కి తగ్గిన దాఖలాలు కనిపించవు. కొన్ని ప్రాజెక్టులు పాలకులకు వరంగా మారితే.. మరికొన్ని మాత్రం శాపంగా మారతాయి. మూసీని సుందీకరించే విషయంలో మిగతా..2లో

## కొవ్వొత్తులకే రూ.23 కోట్లా.. రాష్ట్రం మొత్తం దీపావళి చేశారా?


2లో

బుడమేరు వరద సాయం లెక్కలపై వైసీపీ సెటైర్లు

- చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నేతలు వందల కోట్లను వెనకేసుకున్నారని విమ
- విజయవాడకు వరద కాదు కానీ చంద్రబాబు బ్యాచ్ పండుగ చేసుకుందని వైసీపీ విమర్శించింది
- ఇష్టానుసారం బిల్లులు రాసుకుని కోట్లు కొట్టేశారని ఆరోపించింది

## అమరావతికి ఇక నుంచి - కేంద్రం కీలక నిర్ణయం..!!




- ఏడీబీ రాజధానికి రూ 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం
- అమరావతికి రోడ్డు, రైలు కనెక్టివిటీ పైన కేంద్రంతో చర్చలు
- రాజధాని అమరావతికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ

## బీఆర్ఎస్‌కు కొత్త నాయకత్వం అవసరమా..?

# కేడర్ అదే కోరుకుంటున్నదా..?

- టీఆర్ఎస్‌ను కొత్త బీఆర్ఎస్ పార్టీగా మార్చినప్పటికీ ప్రజలు మద్దతుగా నిలుస్తూ వచ్చారు
- రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీనే ఆదరించారు ప్రజలు
- పది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ పార్టీ పాలైంది
- ఈ క్రమంలో నాయకత్వాన్ని మారిస్తేనే పార్టీకి పూర్వవైభవం వస్తుందని టాక్ నడుస్తోంది


2లో

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమం క్రమంలో టీఆర్ఎస్ అంటే ప్రజలకు ఓ సెంటిమెంట్.. ఓ భరోసా. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఊరూరా గులాబీ జెండాలను ఎగురవేశారు. కేసీఆర్ నేతృత్వంలో పుట్టుకొచ్చిన పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అక్కున చేర్చు కున్నారు. పెద్దమొత్తంగా ఆదరించారు. అలా.. తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీకి తిరుగు లేకుండా పోయింది. మిగతా..2లో

## తెలంగాణలో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు


2లో

పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్ : తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు రోజుల పాటు ఉరుములు, మిగతా..2లో

## ఎగ్జిట్ పోల్స్ వ్యవస్థ సిగ్గుపడేలా హర్యానా ట్రెండ్స్ ఉన్నాయి: శశి థరూర్




- హర్యానాలో ఊహించని విధంగా లీడ్ లోకి వచ్చిన బీజేపీ
- ఎన్నికల ఫలితాల చివరి వరకు వేచి చూద్దామన్న శశి థరూర్
- బీజేపీ లీడ్ లోకి రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని వ్యాఖ్య

ఢిల్లీ : హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. మిగతా..2లో

## ఎన్నికల్లో అతవిశ్వాసం పనికిరాదు : హర్యానాలో ఒక్క సీటూ రాకపోవడంపై కేజ్రీవాల్

మొదటి పేజి తరువాయి

ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. హర్యానా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేసి ఖాతా కూడా తెరవలేదు. 90 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 47, కాంగ్రెస్ 37, ఐఎన్ఎల్డీ 3 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఇతరులు మూడు స్థానాల్లో ముందంజలో ఉన్నారు. కానీ 90 సీట్లకు గాను 89 స్థానాల్లో పోటీ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కచోటా విజయం దక్కించుకోలేకపోయింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఈ ఫలితాలు (హర్యానా ఎన్నికలు) అతిపెద్ద గుణపాఠం... ఎప్పుడూ అతివిశ్వాసం ఉండరాదని కేజ్రీవాల్ అన్నారు. హర్యానాలో ఫలితాలు ఎవరికి అనుకూలంగా ఉంటాయో చూద్దామని వ్యాఖ్యానించారు. ఏ ఎన్నికలను కూడా తేలికగా తీసుకోవద్దని సూచించారు. ప్రతి ఎన్నిక, ప్రతి సీటు కూడా ఎంతో క్లిష్టమైనదన్నారు.

## జులానా నుంచి మాజీ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ గెలుపు

మొదటి పేజి తరువాయి

వినేశ్ ఫోగాట్ విజయం సాధించారు. సమీప బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్‌పై 6,015 ఓట్ల మెజార్టీతో గెలిచారు. మొదటి ఆరు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి ముందంజలో ఉన్నారు. ఆ తర్వాత నుంచి ప్రతి రౌండ్‌లోనూ వినేశ్ ఫోగాట్ మెజార్టీ పెరుగుతూ వచ్చింది.ఆరో రౌండ్ ముగిసే సమయానికి వినేశ్ ఫోగాట్ 1,200 ఓట్ల వెనుకంజలో ఉన్నారు. అయితే 7వ రౌండ్‌లోకి వచ్చేసరికి వినేశ్ ఫోగాట్ 38 ఓట్ల ఆధిక్యంలోకి వచ్చారు. ఆ తర్వాత ఆమె మెజార్టీ క్రమంగా పెరుగుతూ వచ్చింది. కాగా, జులానా అసెంబ్లీ స్థానంలో వినేశ్ ఫోగాట్ గెలవడం ఓ విశేషమైతే, ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ 19 ఏళ్ల తర్వాత చేజిక్కించుకోవడం మరో విశేషం. వినేశ్ ఫోగాట్ విజయం సాధించడంతో మరో రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫోగాట్‌కు అభినందనలు... ఇది కేవలం జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు, అలాగే మూడు నాలుగు పార్టీల మధ్య పోరు కాదని పేర్కొన్నారు. ఈ పోరు బలమైన అణిచివేతశక్తులతో జరిగిన పోరు అని పేర్కొన్నారు. ఈ పోరులో వినేశ్ ఫోగాట్ గెలిచిందని రాసుకొచ్చారు.

## అతిపెద్ద 3ఢి-ప్రింటెడ్ భవనం ప్రారంభం..ఎక్కడో తెలుసా?

ఢిల్లీ : మధ్యప్రదేశ్‌లోని మోరార్ కంటోన్మెంట్‌లో జవాన్ల కోసం నిర్మించిన మొదటి 3డీ ప్రింటెడ్ భవనాన్ని భారత సైన్యం ఆధ్వర్యంలో ప్రారంభించారు. సైనిక నిర్మాణాలలో నూతన ఆవిష్కరణలకు రూపొందించిన ప్రణాళికల్లో భాగంగా మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ , తెలంగాణకు చెందిన సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ భాగస్వామ్యంతో చేపట్టిన ఈ వినూత్న ప్రాజెక్ట్, సైనిక మౌలిక సదుపాయాలలో ఒక పెద్ద ముందడుగును వేయనుంది. దీన్ని షాబాజ్ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ KTG కృష్ణన్ ప్రారంభించారు. ఈ అత్యాధునిక బ్యారక్ రిమోట్ క్లిష్టతరమైన, సవాలుగా ఉన్న భూభాగంలో సైనికులకు సమర్థవంతమైన గృహ సముదాయాన్ని, అవసరాన్ని సూచిస్తుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా అధునాతన నిర్మాణ పద్ధతులను ఉపయోగించడం ద్వారా, జవాన్లకు నాణ్యమైన వసతి కల్పించడంతోపాటు గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ఇండియన్ ఆర్మీ తన సిబ్బందికి గృహనిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు అధునాతన నిర్మాణ సాంకేతికతలను విస్తరించేందుకు సిద్ధం అయ్యింది.

## ట్రెండ్స్‌ను షేర్ చేస్తూ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేలా బీజేపీ ప్రయత్నిస్తోందా..?

ఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. రౌండ్ రౌండ్‌కు అంచనాలు మారుతున్నాయి. హర్యానాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందంటూ అన్నీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా.. ఫలితాలు అందుకు విరుద్ధంగా వెలువడుతున్నాయి. ఫలితాల్లో తొలుత కాంగ్రెస్ దూసుకెళ్లగా తరువాత ఢీలా పడింది. అతితక్కువ స్థానాల్లో లీడ్‌లో ఉన్న బీజేపీ ఒక్కసారిగా పుంజుకుంది. ఉత్కంఠ భరితంగా సాగుతున్న పోరులో బీజేపీ విజయం దిశగా దూసుకెళ్తోంది. వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకెళ్తుంది. అయతే తమదే గెలుపు అంటూ ధీమాగా ఉన్న కాంగ్రెస్‌కు హర్యానా ఫలితాలు షాక్‌ను ఇవ్వడంతో.. ఎన్నికల ఫలితాలు వెల్లడించడంలో ఆలస్యం జరుగుతోందంటూ హస్తం పార్టీ మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల కమిషన్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసింది. ఉదయం 9 మరియు 11 గంటల మధ్య ఈసీ వెబ్‌సైట్‌లో ఫలితాల అప్‌డేట్ లేదని, మందకొడిగా సాగుతోందని లేఖలో పేర్కొంది. మీడియాలో వస్తోన్న ఫలితాల సరళితో పోల్చినప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ ఆలస్యంగా ఉంటుందని తెలిపింది. వెబ్‌సైట్‌ను వాస్తవమైన, ఖచ్చితమైన గణాంకాలతో అప్‌డేట్ చేయాలంటూ తమ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని ఈసీని కోరింది. దీనివల్ల హానికరమైన తప్పుడు వార్తలను నివారించవచ్చని తెలిపింది. మరోవైపు ఈసీ వెబ్‌సైట్ అప్‌డేట్‌లో జాప్యంపై కాంగ్రెస్ నేత జైరాం రమేష్ విమర్శలు గుప్పించారు. 'లోక్‌సభ ఎన్నికల ఫలితాల సమయంలో మాదిరిగానే.. హర్యానా కౌంటింగ్ ఫలితాల సరళిని కూడా ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయడంలో జాప్యం కనిపిస్తోంది. కాలం చెల్లిన, తప్పుదోవ పట్టించే ట్రెండ్స్‌ను షేర్ చేస్తూ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేలా బీజేపీ ప్రయత్నిస్తోందా..?ఈ అంశంపై ఇసికి ఫిర్యాదు చేశాం. మా ప్రశ్నలకు ఈసీ సమాధానమిస్తుందని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు.

## దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే: కేటీఆర్

హైదరాబాద్ : దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులేనంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఉద్యోగులకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కేటీఆర్ పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన దసరా దగ్గరకు వచ్చినప్పటికీ ఉద్యోగుల చేతిలో డబ్బులు లేక సరుకులు కొనుగోలు చేయలేకపోతున్నారని రాసుకొచ్చారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బం దికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్... పంచాయతీ కార్మికులు... మున్సిపాలిటీ కార్మికులు... ఆసుపత్రి సిబ్బంది... హాస్టల్ వర్కర్స్... గెస్ట్ లెక్చరర్స్... ప్రతీ శాఖలోనూ వేతనాల్లేక చిరుద్యోగులు విలవిల్లాడుతున్నారని పేర్కొ న్నారు. కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి నానా తిప్పలు పడుతున్నారని రాసుకొచ్చారు. ఒకటో తేదీనే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటు పోయాయని నిలదీశారు. దసరా దగ్గరకు వచ్చి నప్పటికీ సరుకులు కొనడానికి ఉద్యోగుల చేతిలో నయాపైసా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పెడితే బతుకుబండి ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ 10 నెలల పాల న లో తెచ్చిన రూ.80 వేల కోట్ల అప్పులు ఎక్కడకు పోయాయో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చిరుద్యోగులు, చిన్న జీతాల కార్మికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అమరావతికి ఇక నుంచి - కేంద్రం కీలక నిర్ణయం..!!



అమరావతి : ఏపీ రాజధాని అమరావతి పై వేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రాజధానికి రూ 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసాయి. ఇదే సమయంలో అమరావతికి రోడ్డు, రైలు కనెక్టివిటీ పైన కేంద్రంతో చర్చలు జరుగుతున్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రి గడ్కరీతో సమావేశమైన వేళ అమరావతి కనెక్టివిటీ పైన కీలక హామీ దక్కింది.

అమరావతి కోసం

తన ఢిల్లీ పర్యటనలో భాగంగా మొదటి రోజు బిజీగా గడిపిన చంద్రబాబు, ఈ రోజు కూడా వరుసగా కేంద్ర మంత్రులతో సమావేశాలు కొనసాగిస్తున్నారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.. రాజధాని అమరావతికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ, అమరావతి – హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, అమరావతి–రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ సహా రాష్ట్రంలోని పలు ఇతర జాతీయ రహదారుల గురించి చర్చించారు.

కేంద్రం హామీ

అదే విధంగా.. రాజధాని అమరావతికి అన్ని జిల్లాల కనెక్టివిటీ, అమరావతి – హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, అమరావతి – రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ వంటి కీలక అంశాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రతిపాదనలను గడ్కరీకి సమర్పించారు. నిధుల కేటాయింపు తో పాటుగా రాజధాని నిర్మాణంలో భాగంగా కనెక్టివిటీ ఏర్పాటు పైన చర్చించారు. ఈ సమయంలో గడ్కరీ నుంచి చంద్రబాబుకు హామీ దక్కింది. తన శాఖ నుంచి అమరావతికి పూర్తి స్థాయిలో సహకారం ఉంటుందని చెప్పినట్లు తెలుస్తోంది. అదే సమయంలో జాతీయ రహదారికి అమరావతి కనెక్టివిటీ దిశగా ఇప్పటికే చేసిన నిర్ణయాలు..అమలు ప్రతిపాదనల గురించి ఇద్దరూ చర్చించారు.

వరుస భేటీలు

ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి కుమార స్వామితో భేటీ అయ్యారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ అంశం పైన చర్చిస్తున్నారు. సెయిల్ లో విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ విలీన ప్రతిపాదనల పైన చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం పైన ప్రధానితోనూ చంద్రబాబు చర్చించారు. ఇక, సాయంత్రం 4:30కు కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో,5:45కు కేంద్ర పెట్రోలియం, సహజ వనరుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో చంద్రబాబు సమావేశం అవుతారు. రాత్రి 8 గంటలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ చంద్రబాబు భేటీ .

# పోలవరం నిర్మాణానికి సంబంధించి 2,800 కోట్ల రూపాయలను విడుదల

మొదటి పేజి తరువాయి



ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఉన్న నేపథ్యంలోనే కేంద్రం ఒక కీలక నిర్ణయాన్ని తీసుకుంది. పోలవరం నిర్మాణానికి సంబంధించి 2,800 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అందులో రూ.800 కోట్లు పాత బకాయిల కింద, 2000 కోట్ల రూపాయలు అడ్వాన్స్ కింద చెల్లించినట్లు అధికారుల వివరణ ఇచ్చారు. నెల క్రితం 30,436 కోట్ల రూపాయల రెండో డీపీఆర్‌ను ఆమోదించింది కేంద్ర కేబినెట్. ఆ మేరకు రూ. 2,800 కోట్ల ను తాజాగా విడుదల చేసింది. దీంతో హర్షం వ్యక్తం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. మొదటి డీ పీ ఆర్ కంటే రూ. 12,157 కోట్ల అదనంగా రెండో డీ పీ ఆర్ ఆమోదం పొందడంతో ఆ నిధులను రెండేళ్లలో ఇవ్వనున్నట్టు కేంద్రం బడ్జెట్ లో పేర్కొంది. ఆ మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 6వేల కోట్లు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 6,157 కోట్లు ఇస్తామన్న కేంద్రం,

తాజాగా రూ. 2,800 కోట్లను విడుదల చేసింది.

రెండో డీపీయర్ రూ.30,436 కోట్లకు ఆమోదం

పోలవరం నిర్మాణం దశాబ్దాల కల. దాదాపు స్వాతంత్రం వచ్చినప్పటినుంచి ఈ డిమాండ్ ఉన్నా 2004 తర్వాత దానిపై ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి. మొదట్లో దాని నిర్మాణ అంచనా రూ.10 వేల కోట్ల నుంచి ఏళ్లు గడిచే కొద్దీ అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో మొదటి డీ పీ ఆర్ ను ప్రధాని మోదీ 1.0 ప్రభుత్వం రూ. 18,279 కోట్లకు ఆమోదం తెలిపింది. అయితే భూ సేకరణ, నిర్వాసితుల పునర్నిర్మాణ వ్యవహారాలు భారీగా పెరగడంతో ఒకానొక దశలో దాని వ్యయం రూ. 30, 436 కోట్లుగా అంచనా వేసి రెండో డీ పీ ఆర్ ను పంపారు. దాన్ని మోదీ 3.0 ప్రభుత్వం నెల కిందట ఆమోదించి బ్యాలెన్స్ అమౌంట్ రూ. 12,157 కోట్లను రెండేళ్లలో ఇస్తామని బడ్జెట్ లో పేర్కొంది. ఆ మేరకు తాజాగా రూ. 2,800 కోట్లు విడుదల చేసింది.

ప్రస్తుత అంచనా రూ. 60 వేల కోట్లు

వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, భూ సేకరణకు చెల్లించాల్సిన బకాయిలు, నిర్వాసితుల పునర్నిర్మాణం ఖర్చు ఏటికేడు భారీగానే పెరుగుతూ ఉంది. మొదట్లో రూ. 18,257 కోట్లు, రెండో డీ పీ ఆర్ తయారు చేసింది 2018 లో అయితే అప్పుడు దాని అంచనా వ్యయం రూ. 30,436 కోట్లు. తర్వాత మళ్ళీ ఐదేళ్లు పూర్తి కావడం తో తాజాగా అది రూ. 60 వేల కోట్ల వరకు చేరి ఉంటుందని అంచనా. అయితే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన నేపథ్యంలో మొదట భూ సేకరణ చెల్లింపు అంశం పై కేంద్రం కొంత ఆలోచించినా తాజాగా రాష్ట్రం, కేంద్రం లోనూ ఎన్ డీ ఏ నే ఉండడం తో మూడో డీ పీ ఆర్ ను కూడా త్వరలోనే కేంద్రానికి పంపి ఆమోదింపచేసుకోవాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

ప్రాజెక్టు సందర్శకుల ఖర్చు రూ. 23 కోట్లు విడుదల

గత తెలుగుదేశం ప్రభుత్వం 2018-19 మధ్య పోలవరం నిర్మాణాన్ని సందర్శించే సామాన్య జనానికి ఉచిత బస్ లు, అక్కడ భోజన సదుపాయం కల్పించింది. అయితే తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ నిధులను ఇవ్వకపోవడం తో కాంట్రాక్టర్ హైకోర్టు కు వెళ్లడంతో 12 శాతం వడ్డీతో చెల్లించాలని కోర్టు ఆదేశించింది. దీంతో రూ. 23 కోట్లను ఆ బకాయిల కింద విడుదల చేసింది ప్రభుత్వం.

# మూసీ మీద అంత మొండితనం ఎందుకు రేవంత్?

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు పాలకులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. దాన్ని టేకప్ చేయటం అంటే.. కుక్క తోకను పట్టుకొని గోదారి ఈదినట్లుగా గ్రహించిమధ్యలోనే వదిలేశారు. అందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక పెద్ద ఉదాహరణగా చెప్పొచ్చు. ఆయన ఏదైనా విషయాన్ని సీరియస్ గా తీసుకుంటే.. దాని లెక్క తేల్చే వరకు వదిలి పెట్టరు. అదే సమయంలో తాను అనుకున్నది తలకు మించిన అంశంగా భావిస్తే.. దాన్ని ఇట్టే వదిలేస్తారు. అందుకు నిదర్శనంగా హైదరాబాద్ మహానగరానికి సంబంధించిన కొన్ని అంశాలు కనిపిస్తాయి. హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లుగా మారుస్తానని.. మూసీని అత్యద్భుతంగా చేస్తానని.. బోట్లలో షికార్లు కొట్టేలా చేస్తానని.. నగర వ్యాప్తంగా ఉన్న అక్రమ కట్టడాల అంతు చూస్తానని.. నల్లాల మీద ఉన్న ఇళ్లను కొట్టేస్తానని.. ఎంత పెద్ద వర్షం పడినా.. నగరంలో నీళ్లు అన్నది నిలవకుండా ఉండేలా చేస్తా.. ఇలా చాలానే మాటలు చెప్పారు. కానీ.. తాను చెప్పినవేమీ అంత సులువైన అంశాలు కావన్న విషయాన్ని గుర్తించిన కేసీఆర్.. వాటిని మధ్యలోనే వదిలేశారు. మూసీ విషయాన్ని మూసీకే వదిలేశారు. కానీ.. తాజా ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం గట్టి కమిట్ మెంట్ తో ఉన్నారు. తన హయాంలో మూసీని డెవలప్ చేయాలని.. దాని రూపురేఖలు మార్చటం ద్వారా చరిత్రలో తాను నిలిచిపోవాలన్నట్లుగా ఆయన తీరు ఉంది. ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శల్ని మూటకట్టుకుంటున్నా.. ఆయన మాత్రం మూసీ విషయంలో తగ్గేదేలె అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా (ఆదివారం రాత్రి) హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ తన ప్రసంగంలో భాగంగా మూసీ మీద.. దాన్ని మార్చే విషయంపై తనకున్న కమిట్ మెంట్ ను మరోసారి తన మాటలతో స్పష్టం చేశారు. మూసీ నది పేరును తమ పిల్లలకు పెట్టేలా ప్రక్షాళన చేస్తానని వ్యాఖ్యానించటం గమనార్హం. కాళేశ్వరంపై రూ.లక్ష కోట్లను కుమ్మరించారని.. మూసీ నిర్వాసితులకు రూ.10వేల కోట్లు ఇచ్చేందుకు సహకరించరా? అని ప్రశ్నించారు. కేటీఆర్.. హరీశ్.. ఈటల మూసీ నదీ పరీవాహకంలో ఉంటే జనాల బాధలు తెలుస్తాయని పేర్కొన్నారు. క్రిష్ణా.. గోదావరి.. గంగ.. యమున.. సరస్వతి.. కావేరి అంటూ నదుల పేర్లు తమ పిల్లలకు పెట్టుకునే తల్లిదండ్రులు.. మూసీ పేరును ఎందుకు పెట్టటం లేదని ప్రశ్నించిన ముఖ్యమంత్రి రేవంత్.. "అది విషతుల్యం. మురికిమయం అయిపోయింది. అందుకే దానిని ప్రక్షాళన చేపట్టాలని భావించాం. మూసీ వద్దకు ఇలా వచ్చి అలా వెళ్లటం కాదు. కేటీఆర్.. హరీశ్.. ఈటల వారం రోజులు మూసీ పరివాహక నివాసాల్లో ఉండండి. ప్రజలు పడే బాధలు..కష్టాలు తెలుస్తాయి" అని వ్యాఖ్యానించారు. భాక్రానంగల్.. నాగార్జునసాగర్.. శ్రీశైలం.. శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులు ఎన్ని విపత్తులు వచ్చినా చెక్కు చెదర్లేదన్న సీఎం.. "హైదరాబాద్లో హైకోర్టు.. అసెంబ్లీ.. చార్మినార్ లాంటి ఎన్నో అద్భుత చారిత్రక కట్టడాలు ఉన్నాయి. వందల ఏళ్లు అయినా చెక్కు చెదరకుండా ఠీగా నిలిచాయి. అలాంటి కట్టడాలు నిర్మించిన ఇంజనీర్లనుఆదర్శంగా తీసుకుంటారా? పదేళ్లలోనే కుప్పకూలిన కాళేశ్వరం కట్టిన వారిని అనుసరిస్తారా? వందేళ్ల అనుభవం ఒకవైపు.. పదేళ్ల దుర్మార్గం మరోవైపు. ఆలోచించుకోవాలి" అని పేర్కొన్నారు. రూ.1.50లక్షల కోట్లకు పెంచిన కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంకా పనులు మిగిలే ఉన్నాయని.. మల్లన్నసాగర్ నిర్మించిన చోట



భూకంపాలు వచ్చే ప్రమాదం ఉందని సాంకేతిక నిపుణులు ముందే నివేదిక ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టులో ఏ రోజూ 15 టీఎంసీల కంటే ఎక్కువ నీళ్లు నింపలేదన్న సీఎంరేవంత్.. "మీరు ఎలా కట్టారు? ఎక్కడ కట్టారు? అనే దానిపై విచారణకు సాంకేతిక నిపుణులను నియమిద్దాం. దాని వెనకాల ఉన్న మర్మమేంటో బయటపెడదాం"అని వ్యాఖ్యానించారు. ఇరవైఏళ్లుగా పేదోళ్ల మధ్య.. ప్రజాజీవితంలో తాను ఉన్నానని.. ఇల్లు కూలితే ఎంత బాధ ఉంటుందో తనకు తెలీదా? అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు ఆ దుర్గంధంలోనే బతకాలా? వారికిమంచి భవిష్యత్తు ఉండొద్దా?అని ప్రశ్నించారు. "రూ.లక్ష కోట్లు కాళేశ్వరం మీద కుమ్మరించారు కదా? రూ.10వేల కోట్లు మూసీ నిర్వాసితులకు ఇవ్వటానికి సహకరించరా? వాళ్లకు మంచి కాలనీలు ఏర్పాటు చేసి.. పాఠశాలలు.. జూనియర్.. ఇంజనీరింగ్ కాలేజీలు కట్టిద్దాం. ప్రతి దానికీ అడ్డుపడటం కాదు. నిర్వాసితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండి" అంటూ వ్యాఖ్యానించారు. మరి.. దీనికి కేటీఆర్.. హరీశ్.. ఈటల ఎలా రియాక్టు అవుతారో చూడాలి.

## తెలంగాణలో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు

మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. 8వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, కామారెడ్డి, నాగర్ కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంపడే అవకాశముందని వెల్లడించింది. 9వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది.

## ఎగ్జిట్ పోల్స్ వ్యవస్థ సిగ్గుపడేలా హర్యానా ట్రెండ్స్ ఉన్నాయి: శశి థరూర్

మొదటి పేజి తరువాయి

జమ్మూకశ్మీర్ లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ఘన విజయం దిశగా సాగుతోంది. మొత్తం 90 సీట్లకు గాను కూటమి 52 స్థానాల్లో లీడ్ లో ఉండగా... బీజేపీ 27 స్థానాల్లో ముందంజలో ఉంది. హర్యానాలో ఎర్లీ ట్రెండ్స్ కాంగ్రెస్ కు అనుకూలంగా వచ్చినప్పటికీ... ఆ తర్వాత పరిణామాలు ఊహించని విధంగా మారిపోయాయి. బీజేపీ మ్యాజిక్ ఫిగర్ ను దాటి లీడ్ లోకి వచ్చింది. ప్రస్తుతం హర్యానాలో మొత్తం 90 స్థానాలకు గాను 49 స్థానాల్లో బీజేపీ లీడ్ లో ఉండగా... కాంగ్రెస్ 34 స్థానాల్లో ఆధిక్యతను కనపరుస్తోంది. హర్యానాలో బీజేపీ గెలుపు ఖాయమనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత శశి థరూర్ మాట్లాడుతూ... హర్యానాలో బీజేపీ లీడ్ లోకి రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. ఇప్పటికిప్పుడే ఎన్నికల ఫలితాలపై ఒక అంచనాకు రావద్దని... వేచిచూద్దామని చెప్పారు. హర్యానా ట్రెండ్స్... మొత్తం ఎగ్జిట్ పోల్స్ వ్యవస్థ సిగ్గుపడేలా ఉన్నాయని తెలిపారు. పూర్తి ఫలితాలు వెలువడేంత వరకు మనం వేచి చూద్దామని అన్నారు. హర్యానా ఫలితాలపై తాము ఎన్నో అంచనాలు పెట్టుకున్నామని... అయితే, తాము ఊహించిన విధంగా లేదనేది తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. జమ్మూకశ్మీర్ కన్నా హర్యానాలో ఇండియా బ్లాక్ మెరుగైన స్థితిలో ఉంటుందని భావించామని అన్నారు.ద

## కొవ్వొత్తులకే రూ.23 కోట్లా.. రాష్ట్రం మొత్తం దీపావళి చేశారా?



అమరావతి: ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు బుడమేరు వరదలు అలజడి సృష్టిస్తున్నాయి. వరద సాయంలో చంద్రబాబు సర్కార్ భారీ కుంభకోణానికి తెరలేపిందని వైసీపీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నేతలు వందల కోట్లను వెనకేసుకున్నారని విమర్శిస్తున్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా రూ.534 కోట్లు ఖర్చు చేసిందని చెబుతున్నారని పేర్కొన్నారు. వరదల పేరు చెప్పి వందల కోట్లు కొట్టేస్తారా? సంపద సృష్టి అంటే ఇదేనా అని ఏపీ సీఎం చంద్రబాబును ప్రశ్నిస్తున్నారు. మరీ ఇంత టాలెంటెడ్‌గా ఉన్నారంటే అని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇంతలా ఉమ్మేస్తున్నా మీకు సిగ్గులేదా అని ప్రశ్నించారు. విజయవాడకు వరద కాదు కానీ చంద్రబాబు బ్యాచ్ పండుగ చేసుకుందని వైసీపీ విమర్శించింది. విరాళాల రూపంలో వచ్చిన డబ్బుతో జల్సాలు చేశారని.. ఇష్టానుసారం బిల్లులు రాసుకుని కోట్లు కొట్టేశారని ఆరోపించింది. ఆహార సరఫరాకు రూ.368.18 కోట్లు, మంచి నీటి ప్యాకెట్లకు రూ.26.8కోట్లు, వైద్య సహాయానికి రూ.2.8 కోట్లు, నిత్యవసర వస్తువులకు రూ.61.28కోట్లు, కొవ్వొత్తులకు రూ.23.07కోట్లు ఖర్చు చేసినట్లు టీడీపీ లెక్కలు చెబుతున్నారని మండిపడింది. అసలు కొవ్వొత్తులకే రూ.23 కోట్లు ఖర్చు చేయడమేంటని.. రాష్ట్రం మొత్తం దీపావళి పండుగ ఏమైనా చేశారా? ఏంటి ఈ అరాచకమని చంద్రబాబు సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. వరదల్లో 412 డ్రోన్ల ద్వారా పాల ప్యాకెట్లు పంచామని కూటమి ప్రభుత్వం చెబుతోందని.. అసలు విజయవాడలో 412 డ్రోన్లు ఉన్నాయా? అని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ అద్దె డ్రోన్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నారని మండిపడ్డారు. దాతల విరాళాల్ని జేబులో వేసుకుని బాధితులకు భారీగా ఖర్చు పెట్టినట్లుగా దొంగ లెక్కలు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ వరదసాయం అందకపోవడంతో విజయవాడలోని కలెక్టరేట్ చుట్టూ నిత్యం వేలాది మంది బాధితులు తిరుగుతున్నారని తెలిపారు. అయినా కూటమి నేతలకు ఇదేం బుద్ధి అని.. విరాళాల్ని కూడా వదలరా? అని మండిపడ్డారు.

# బీఆర్ఎస్‌కు కొత్త నాయకత్వం అవసరమా..? కేడర్ అదే కోరుకుంటున్నదా..?

మొదటి పేజి తరువాయి



ఉద్యమపార్టీ నుంచి రాజకీయ పార్టీగా మారిపోయినప్పటికీ ప్రజల నుంచి ఆదరణ మాత్రం కోల్పోలేదు. దాదాపు దశాబ్ద కాలానికి పైగా తెలంగాణ రాష్ట్రంలో ఓ స్థాయిలో పార్టీ ఎదిగిపోయింది. తిరుగులేని శక్తిగా మారింది. మధ్యలో టీఆర్ఎస్‌ను కాస్త బీఆర్ఎస్ పార్టీగా మార్చినప్పటికీ ప్రజలు మద్దతుగా నిలుస్తూ వచ్చారు. అలా.. పదేళ్లపాటు పార్టీని ఆదరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు.. ఏర్పాటు అనంతరం కూడా గులాబీ పార్టీని తమ పార్టీగా భావించి గెలిపించుకున్నారు. రాష్ట్ర ఉద్యమం సందర్భంలో గులాబీ పార్టీ నేతలు ఎన్నిసార్లు రాజీనామాలు చేసి మరోసారి బరిలోకి దిగినా సెంటిమెంటును తెలుపుతూ గెలిపించుకుంటూ వచ్చారు. దాంతో ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఓటమిని చూసింది లేదు. అసెంబ్లీ నుంచి మొదలుకొని.. పార్లమెంట్, లోకల్ బాడీ ఎలక్షన్స్ ఎందులో చూసినా గులాబీ జెండాలే రెపరెపలాడాయి. ఇక.. రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీనే ఆదరించారు ప్రజలు. దాంతో మొదటి సారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలా ఐదేళ్లపాటు పాలన సాగించగా.. మరోసారి వచ్చిన ఎన్నికల్లోనూ కేసీఆర్‌నే ప్రజలు గెలిపించారు. దాంతో రెండు పర్యాయాలు కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. కేసీఆర్ నాయకత్వంలోని పార్టీ బీఆర్ఎస్ దశాబ్దకాలంపాటు ఎటువంటి ఎదురులేకుండా దూసుకెళ్లింది. పార్టీకి ముందు నుంచీ కేసీఆరే అధ్యక్షుడిగా కొనసాగుతూ వస్తున్నారు. వర్కింగ్ ప్రెసిడెంటుగా కేటీఆర్ కొనసాగుతున్నారు. పది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ పార్టీ పాలైంది. దాంతో అప్పటి నుంచి పార్టీ అధినేత కేసీఆర్ ప్రజల్లోకి వచ్చింది లేదు. కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితం అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఘోర ఓటమిని చవిచూసింది. కనీసం ఒక్క సీటును కూడా గెలుచుకోలేకపోయింది. అయినప్పటికీ కనీసం పార్టీ నాయకత్వంతో అధినేత చర్చించిన దాఖలు లేవు. ఓటమికి గల కారణాలను వెతికిందీ లేదు. నాయకత్వంతో సమావేశం అయింది కూడా లేదు. ఇక.. అధినేత పరిస్థితి అలా ఉంటే.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయి కేటీఆర్ వైఖరి మరోలా ఉందని ఆ పార్టీ కేడర్‌లో టాక్. రాష్ట్రంలో కీలక సమయాల్లో ఆయన ఫారిన్ టూర్ వెళ్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కౌశిక్ వివాదం జరిగినప్పుడు ఆయన అందుబాటులో లేరు. అలాగే.. హైడ్రా సమయంలోనూ లేరు. ఈ రెండింటి విషయాల్లోనూ హరీశ్ రావు లీడ్ తీసుకున్నారు. కేటీఆర్ కేవలం ట్విట్టర్ మెస్సేజ్ వరకే పరిమితం అయ్యారు. అటు ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలోనూ బీఆర్ఎస్ లీడర్లు కనిపించలేదు. ఇక మూసీ వివాదం ఇంత పెద్ద స్థాయిలో కొనసాగుతున్నప్పటికీ.. ఇంతవరకు కేసీఆర్ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. వీటన్నింటి నేపథ్యంలో కేడర్ తీవ్ర నైరాశ్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఫామ్‌హౌజ్‌ను వీడి వచ్చేది లేదని.. కేటీఆర్ నుంచి సరైన సమయంలో స్పందన ఉండడం లేదని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో నాయకత్వాన్ని మారిస్తేనే పార్టీకి పూర్వవైభవం వస్తుందని టాక్ నడుస్తోంది. ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను వేరే వాళ్లకి అప్పగిస్తే మరోసారి గులాబీ హవా కొనసాగుతుందని.. లేదంట భవిష్యత్ మరింత అంధకారమే అవుతుందన్న పుకార్లు షికారు చేస్తున్నాయి.

# తహాశీల్దార్ దాసు మృతి



**యర్రగొండపాలెం అక్టోబర్-9( అఖండ భూమి ):** పుల్లలచెరువు తోపాటు యర్రగొండపాలెం ఇంచార్జ్ తహసీల్దార్ గా పనిచేసిన కుక్కముడి దాసు బుధవారం మధ్యాహ్నం అక స్మికంగా గుండెపోటుతో మరణించారు. ప్రస్తుతం ఆయన అర్ధవీడు తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన చొప్పెల్ల పంచాయతీ సెక్రటరీ



**ఆలమూరు అక్టోబర్-9( అఖండ భూమి ):** సాధారణ బదిలీలలో భాగంగా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ పంచాయతీ సెక్రటరీగా విజయ సాయిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ సెక్రటరీగా పనిచేసిన ఎం.శ్యాంసుందర్ రాయవరం మండలం మాచవరం పంచాయతీ సెక్రటరీగా బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా సెక్రటరీ విజయ సాయిరెడ్డి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ని ఆలమూరు మండల టిడిపి అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి సమక్షంలో వాడపాలెంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం బండారుని మర్యాద పూర్వకంగా కలిసినారు. ఎమ్మెల్యే బండారుని కలిసిన వారిలో చొప్పెల్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకర కామరాజు ఉన్నారు.

## ఆర్టీసీ అవుట్ గేట్ వద్ద గోతులను పూడ్చు కార్యక్రమం పనులు



**నర్సీపట్నం, అక్టోబర్-9( అఖండ భూమి ):** నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ అవుట్ గేట్ వద్ద పెద్ద పెద్ద గోతులుగా ఆర్టీసీ ప్రయాణాలకు ఆటంకంగా కనిపించే సమస్యకు నర్సీపట్నం డిఎం ధీరజ్ గారు పరిష్కార మార్గం చూపించిన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలియజేస్తూ ఆర్టీసీ అవుట్ గేట్ వద్ద గోతులు వంటి ఉండేవని ఈ మార్గం గుండా ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు నడిపే క్రమంలో ఇబ్బందులు పడడం జరిగిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డ్రైవర్లు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని నర్సీపట్నం ఆర్టీసీ డిఎం గమనించి గుర్తించి ఇక్కడి గోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలనే సదుద్దేశంతో గోతులను పూడ్పించే కార్యక్రమం పనులను చేపట్టారు. ఇందులో భాగంగా గోతులున్నచోట జెసిబి సహకారంతో గోతులను మట్టితో కప్పడం వంటివి చేయడమే కాకుండా సిమెంటు కాంక్రీట్ తో గచ్చు వలె చేయించే వంటి పనులు కార్యక్రమం జరిపించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ డిఎం చేపడుతున్న పనుల తీరు పట్ల ఈ సందర్భంగా ప్రయాణికులనే కాకుండా ఆర్టీసీ సిబ్బంది సైతం అభినందిస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడి ఆర్టీసీ డిఎం మెరుగైన పని సేవలకు సర్వత్రప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన వైట్ల కనక దుర్గారావుని ఘనంగా సన్మానించిన గౌడ్ సంఘం



**ఆలమూరు అక్టోబర్-9( అఖండ భూమి ):** వైట్ల కనక దుర్గారావు రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఆలమూరు గౌడ్ సంఘం వారు ప్రముఖ పారిశ్రామిక వేత్త, శ్రీకృష్ణ తేజ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత వైట్ల కనక దుర్గారావును ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం అధ్యక్షులు మార్గని వీరబాబు మాట్లాడుతూ వైట్ల కనక దుర్గారావు మంచి మనిషి, కలియుగ దానకర్ణుడని గుప్తదానాలు చేసే మహానుభావుడుకి భవిష్యత్ లో మరింత ఉన్నతపదవులు వరించాలని కోరుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రేలంగి నాగు, రేలంగి పెద్ద నార్గాని సెంథిల్ కుమార్, మార్గని రమణ, మార్గని వీరబాబు, బొర్రా స్వామి, రేలంగి బాబురావు, అయినవిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ గారిని కలిసిన ఎర్రగొండపాలెం పి టి ఎల్ యు నాయకులు



**ఎర్రగొండపాలెం అక్టోబర్ 9 (అఖండభూమి):** ఇటీవల ఎర్రగొండపాలెం కు నూతనంగా వచ్చిన తహశీల్దార్ బాల కిషోర్ ని ఎర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ నాయకులుమర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. రైతులు, పేద ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 20 సం. నుండి ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న తమకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని పి టి ఎల్ యు నాయకులు కోరారు. తహసీల్దార్ ని కలిసిన వారిలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పి టి ఎల్ యు అధ్యక్షులు గుమ్మా రాజయ్య, ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు నానా.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ముండ్ల సురేష్ బాబు,నాయకులు బొంద్ల. మురళి,షేక్ బాజి ఉన్నారు.

## గ్రామంలో ఓ.ఎన్.జి.సీ. కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉప్పూడి గ్రామస్తులు ఆందోళన



**కాట్రేనికోన అక్టోబర్ 9 అఖండ భూమి:** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పూడి: సైట్ కు వెళ్లే దారికి అడ్డంగా శిబిరం ఏర్పాటు చేసి నిరశనలో పాల్గొన్న జనసేనపార్టీ కి చెందిన గ్రామ సర్పంచ్ రంబాల రమేష్, రైతులు, గ్రామస్తులు..గతం వైకాపా ప్రభుత్వం హయాంలో గ్రామంలో జరిగిన బ్లో అవుట్ కారణంగా నష్టపోయిన రైతులను,గృహస్థులును ఆదుకోవాలి......లీజుకు తీసుకున్న రైతులకు చెందిన భూముల లీజులను చెల్లించాలి.... గ్రామాభివృద్ధికి సహకరించాలి.... ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్...

## ఆలమూరు మండల ఈవోపిఆర్డిగా రాజు బాధ్యతల స్వీకరణ



**ఆలమూరు (అఖండ భూమి):** ఆలమూరు మండల ఈవోపిఆర్డిగా ఏ.రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా మండపేట మండలం నుండి ఈయన ఆలమూరు మండలానికి బదిలీపై వచ్చారు. ఆలమూరులో ఈవోపిఆర్డిగా పనిచేసిన రాజకుమార్ ఉప్పలగుప్తం మండల ఈవోపిఆర్డిగా బదిలీపై వెళ్లారు. ఆలమూరు ఈవోపిఆర్డిగా బాధ్యతలు స్వీకరించిన రాజును ఎంపీడీవో జాన్ లింకన్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది అభినందించారు.

# అల్లూరి జిల్లా పాడేరు కేంద్రాన్ని నర్సీపట్నం కేంద్రంగా ప్రకటిస్తే ఉద్యమానికి సిద్ధం

### పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు శ్రీ.మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 09. (అఖండ భూమి ):** అభివృద్ధికి నోచుకోని వెనకబడిన గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఉద్దేశం తో మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి అల్లూరి జిల్లా గా ప్రకటించి అదే జిల్లా పాడేరు కేంద్రంగా ఉండడం వల్ల గిరిజన ప్రాంత ప్రజలకు జిల్లా అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు చెప్పుకునే విధంగా ఉంటే అదే జిల్లా నర్సీపట్నం కేంద్రంగా తరలిస్తే మాత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అలాగే జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు పలు సంఘాలు ఏకమై ఉద్యమం చేపడతామని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మీడియా ద్వారా తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చెందని గిరిజన ప్రాంతం స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళైనా అభివృద్ధి నోచుకోని వెనకబడిన ప్రాంతాలు గిరిజన ప్రాంతం అలాంటి ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పడి ఇప్పుడిప్పుడు అభివృద్ధి చెందుతుంది అలాంటి తరుణంలో ఇదే అల్లూరి జిల్లా నీ నర్సీపట్నం కేంద్రంగా కొనసాగిస్తే ఊరుకోం అని అన్నారు. గిరిజన ప్రాంతం ప్రజలు బాగుపడడం కూటమి ప్రభుత్వనికి ఇష్టం లేదని అందుకే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీధరి రాంబాబు,ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొర, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు గబ్బడ చిట్టిబాబు,ఏఎంసీ మెంబర్ లకే రామ సత్యవతి, ఎంపీటీసీలు లకే రామక్రిష్ణ పాత్రుడు, కుంతురు నరసింహ మూర్తి, సల్ల చిట్టెమ్మ, సర్పంచులు:- వనుగు బసవన్న దొరా, కుర్రబోయిన సన్నీ బాబు, వంతల రాంబాబు, మాజీ సర్పంచులు శరభ సూర్యనారాయణ, మినుముల కన్న పాత్రుడు, పాంగి నాగరాజు, సీనియర్ నాయకులు, బోనంగి వెంకట రమణ, డి. పి.రాంబాబు, వి.నరేష్, భూర మహేష్, పాంగి రాజేష్, పాల్గొన్నారు.

## కొలుకుల , గోళ్ళ విడిపి గ్రామాలు లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



జిల్లా ఇంచార్జ్

**యర్రగొండపాలెం అక్టోబర్ 9 (అఖండభూమి):** మండలంలోని బుధవారం కొలుకుల మరియు గోళ్ళ విడిపి గ్రామాలు లోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు హాజరవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది, ప్రత్తి, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో యమ్ ఐ ఏ ఓ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న,సన్నకారు ,యస్ సి ,యసై టి రైతులకు 90% రాయితీ పై రైతులకు డ్రిప్ అందించటం జరుగుతుందని, 1 హెక్టర్ కి పూర్తీ ఖరీదు 124000/- సబ్సిడీ పోను 12400/-రైతులు కట్టవలేనని తెలియజేసారు,అలాగే 55 % రాయితీ తో స్ప్రింక్లర్స్ ఇవ్వటం జరుగుతుందని ,కావలసిన రైతులు పొలంపాస్ బుక్ ,ఆధర్ కార్డు ,1%దీ% ,అడంగల్,ఫోటో రైతు సేవ కేంద్రం సిబ్బందికి ఇవ్వవలసిందిగా తెలియజేయుట మైనది .ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్.మాల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ ప్రత్తి పంట కు అధిక వర్షాలు లాంటి ప్రతికూల వాతావరణ పరిస్తితులు ఏర్పడినప్పుడు సిఫారుసు చేసిన మోతాదు తో పాటుగా ,1/3 వంతు మోతాదు అధికంగా నత్రజని మరియు పోటాష్ నిచ్చే ఎరువులను పంటకు అందించాలని ,బెట్ట పరిస్తితులు ఏర్పడినప్పుడు నత్రజని మరియు పోటాష్ నిచ్చే ఎరువులను పిచికారి రూపంలో అందించాలని తెలియజేసారు.ప్రత్తి పంటలో ఆకులు పక్వానికి రాకముందే రాలిపోవటం గమనించటం జరిగినదని ,నివారణకు 2% పొటాసియం నైట్రేట్ ద్రావణాన్ని ప్రత్తి కాయ దశలో ఉన్నప్పుడు నాలుగు నుండి ఐదు రోజులు రెండుసార్లు పిచికారి చేయవలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్. మాల్యాద్రి రెడ్డి డ్రిప్ ఇరిగేషన్- ఎంఐఏఓ పి.రామిరెడ్డిగారు , వి ఏ ఏ షేక్ పెద్ద మస్తాన్ వలి, ఎంపీఈఓ పి. పార్వతి బాయ్, మార్కెట్ ప్రతినిధి అంజి బాబు మరియు ఆయా గ్రామ రైతులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## శ్రీలలితాదేవి నవరాత్రులలో 7 వ రోజు సరస్వతి దేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**యానం అక్టోబరు 9 (అఖండ భూమి) :** యానంలో వేంచేసిన శ్రీ లలితాదేవి అమ్మవారి నవరాత్రుల్లో 7వరోజు సరస్వతిదేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు-కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈరోజు జగన్మాత చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో దర్శనమిచ్చే రోజని పరాశక్తి తొలిగా ధరించిన ఐదు రూపాల్లో సరస్వతి ఒకటని,ఆ-మాత కేవలం చదువులనే కాదు సర్వశక్తి సామర్థ్యాలను తన భక్తులకు ప్రసాదిస్తుందని మహామాయ-భాషా జ్యోతిర్మయి-కళారస హృదయగా సరస్వతీ దేవిగా పూజలందు కొంటోందని, బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీదేవిని పురాణాలు అభివర్ణించాయని, త్రిశక్తి స్వరూపాల్లో సరస్వతి మూడో శక్తి రూపమని,సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవతయని ఈతల్లిని ఆరాధించడం వలన బుద్ధి-వికాసం- విద్యాలాభం కలుగుతాయని, అమ్మవారిని శ్వేతపద్మాన్ని అధిష్టించి-వీణ-కమండలం-అక్షరమాలను ధరించి అభయముద్రతో విరాజిల్లే శ్రీ సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిస్తుందని వీణాధరే విపుల మంగళ దానశీలే భక్తార్తినాశిని విరించి హరీశ వంద్యే కీర్తిప్రదే అఖిల మనోరదే మహార్వేవిద్యాప్రదాయిని సరస్వతి నౌమి నిత్యం అని మనసారా స్తుతిస్తే భక్తుల అజ్ఞాన తిమిరాలను తొలగించి, భక్తుల హృదయాల్లో జ్ఞానజ్యోతులను ప్రకాశింపచేస్తుందని వాక్ శక్తిని-స్ఫూర్తిని ప్రసాదిస్తుందని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్ తెలిపారు.

## రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన వైట్ల కనక దుర్గారావుని ఘనంగా సన్మానించిన ఆలమూరు పంచాయతీ పాలకవర్గ సభ్యులు



**ఆలమూరు అక్టోబర్ 9 (అఖండభూమి):** వైట్ల కనక దుర్గారావు రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా వైస్ ఎంపిపి, ఆలమూరు పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్త, శ్రీకృష్ణ తేజ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత వైట్ల కనక దుర్గారావును ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవాని, ఆలమూరు పంచాయతీ ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం మాట్లాడుతూ వైట్ల కనక దుర్గారావు మంచి మనిషి, కలియుగ దానకర్ణుడని గుప్తదానాలు చేసె మహానుభావుడుకి భవిష్యత్ లో మరింత ఉన్నతపదవులు వరించాలని కోరుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవాని, పంచాయతీ ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం, చల్లా భూషణం, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, వార్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య, లంకె వెంకటరెడ్డి, ఎరుకొండ గణేష్, జనసేన పార్టీ సెక్రటరీ శిరిగినీడి పట్టాభి, రాహుల్, చంద్రం, కొపనాతి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ సర్కిల్ పరిధిలో 70 దరఖాస్తులు ఎక్సైజ్ సీఐ సంతోష్



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 09. (అఖండ భూమి ):** నూతన మద్యం విధానంలో అరకు సర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాల కోసం మంగళవారం రాత్రి 7.45 గంటల వరకు 70 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. మూడు మండలాల పరిధిలో అనంతగిరి -1 అరకులోయ-4దుంబ్రిగుడ -1 మొత్తం 6 మద్యం దుకాణాలకు లైసెన్స్ జారీకి నోటిఫికేషన్ ఇచ్చారు. సగటున ఒక్కొక్క దుకాణానికి సుమారు 12 దరఖాస్తులు వచ్చాయని సీఐ తెలిపారు.

## తహాశీల్దార్ దాసు మృతి



**పుల్లలచెరువు అక్టోబర్ 9 (అఖండభూమి):** పుల్లలచెరువు తోపాటు యర్రగొండపాలెం ఇంచార్జ్ తహసీల్దార్ గా పనిచేసిన కుక్కముడి దాసుకొద్ది సేపటి క్రితం గుండెపోటుతో మరణించారు. ప్రస్తుతం ఆయన అర్ధవీడు తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులలో 7 వ రోజు సరస్వతి దేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.



**కాకినాడ అక్టోబరు 9 (అఖండ భూమి):** కాకినాడ మహాలక్ష్మి నగర్లో వేంచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల్లో 7వరోజు సరస్వతిదేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు-కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ జగన్మాత చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో దర్శనమిచ్చే రోజని పరాశక్తి తొలిగా ధరించిన ఐదు రూపాల్లో సరస్వతి ఒకటని ఆ-మాత కేవలం చదువులనే కాదు సర్వశక్తి సామర్థ్యాలను తన భక్తులకు ప్రసాదిస్తుందనిమహామాయ-భాషా జ్యోతిర్మయి-కళారస హృదయగా సరస్వతీ దేవిగా పూజలందు కొంటోందని, బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీదేవిని పురాణాలు అభివర్ణించాయని, త్రిశక్తి స్వరూపాల్లో సరస్వతి మూడో శక్తి రూపమని,సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవతయని ఈతల్లిని ఆరాధించడం వలన బుద్ధి-వికాసం-విద్యాలాభం కలుగుతాయని, అమ్మవారిని శ్వేతపద్మాన్ని అధిష్టించి-వీణ-కమండలం-అక్షరమాలను ధరించి అభయముద్రతో విరాజిల్లే శ్రీ సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిస్తుందని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు.

అఖండ భూమి

గురువారం 10 10 2024

## కలెక్టర్ కు మెమోరాండం అందించిన మున్సిపాలిటీ వర్క్ చార్జ్డ్ సిబ్బంది. అలేటి.నాగయ్య



**యర్రగొండపాలెం అక్టోబర్ 9 (అఖండభూమి):** ప్రకాశం జిల్లా కలెక్టర్ కి మార్కాపురం డివిజన్ ఇరిగేషన్ ఆర్ అండ్ బి ఎన్ ఎస్ పి పంచాయతీరాజ్ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న వర్క్ చార్జ్డ్ సిబ్బందికి నివాస స్థలం కొరకు మెమోరాండం కలెక్టర్ తమీమ్ అన్సారీయా కి సమర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆయా మండలంలో నుంచి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు .కలెక్టర్ స్పందించి ఖచ్చితంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. యర్రగొండ పాలెం మార్కాపురం డివిజన్ వర్క్ అధ్యక్షుడు ఆలేటి నాగయ్య ,ఉద్యోగులు,వర్క్ చార్జ్డ్ సిబ్బంది కలెక్టర్ ను కలిశారు.

## వేపాడ తహాశీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన జె. రాములమ్మ



**వేపాడ అక్టోబర్ 9 (అఖండభూమి):** వేపాడ మండల తహాశీల్దార్ గా జె. రాములమ్మ బుదవారం భాద్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇంఛార్జి తహాశీల్దార్ గా భాద్యతలు చేపట్టిన ఉప తహాశీల్దార్ కొల్లి సన్యాసినాయుడు స్థానంలో జిల్లాలోని సీతానగరం మండల తహాశీల్దార్ గా పనిచేస్తున్న రాములమ్మను వేపాడ తహాశీల్దార్ గా బదిలీ చేయడంతో ఇక్కడ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గతంలో ఇక్కడ కొంతకాలం తహాశీల్దార్ గా పనిచేసిన అనుభవం మేరకు రెవెన్యూ పరంగా ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పారదర్శక పాలన అందిస్తామని తహాశీల్దార్ రాముడమ్మ వెల్లడించారు. కాగా ఆమె తహాశీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఉప తహసిల్దార్ సన్యాసి నాయుడు,కార్యాలయం సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేజీబీవీ లో వంట మనిషి పోస్టుల భర్తీ : ఎంఈఓ ఆంజనేయులు

**జిల్లా ఇంచార్జ్**

**యర్రగొండపాలెం అక్టోబర్ 9 (అఖండభూమి):** మండలం లోని కే జీ బీ వీ పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టులు అయిన సహాయ వంటమనిషి (2) పోస్టులు అవుట్ సోర్సింగ్ విధానంలో పూర్తిచేయనున్నట్లు యం ఇ ఓ లు తెలిపారు. 18 నుండి 42 సంవత్సరాల వయసు కలిగి, స్థానికంగా నివాసం ఉంటున్న వారు అర్హులు.అప్లై చేయటానికి 15 /10/24 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు వుంటుందని , తర్వాత వచ్చిన అప్లికేషన్లు పరిగణించవని తెలిపారు. అప్లై చేయదలచిన వారు సంబంధిత డాక్యుమెంట్స్ తో పాటు ప్రొఫార్మా , పూర్తి చేసి మండల విద్యా శాఖా కార్యాలయం నందు ఇవ్వవలసి వుంటుందనీ , ఏదైనా సమాచారం కావలసినవారు యం ఇ ఓ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## చైల్డ్ ఫండ్ ఇండియా లింకేవర్కర్ స్కీమ్ గ్రామ స్థాయి సమావేశ



**ఎస్ రాయవరం మండలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 9:** మండలంలో ఉప్పరపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో ఎస్ రాయవరం మండలం ఉప్పరపల్లి గ్రామంలో గ్రామస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్ గోవింద్ రావు మాట్లాడుతూ లింక్ వర్కర్ స్కీమ్ ద్వారా గ్రామంలో ఇచ్చే సర్వీసెస్ గురించి హెచ్ఐవి వచ్చే మార్గాలు టీబీ వ్యాధి మరియు సుఖ వ్యాధుల గురించి తెలియజేయడం జరిగింది అదేవిధంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల సర్వీసెస్ గురించి మరియు సర్వీసెస్ సెంటర్స్ గురించి గ్రామస్తులుకు అవగాహన కల్పించడం జరిగింది. హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా ఉండాలని వారికి గ్రామస్తులు సహాయ సహకారాలు అందించాలని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డి శ్రావణి ఏయనం జీ వరలక్ష్మి ఆశా వర్కర్ల టి సత్యవతి కే కుమారి అంగన్వాడీ టీచర్స్ ఎస్ సత్య ప్రసన్న టి వెంకటరత్నం గ్రామస్తులు డ్వాక్రా సభ్యులు గర్భిణీ స్త్రీలు మరియు యూత్ మెంబర్స్ లింక్ వర్కర్ అప్పలనర్స్ పాల్గొనడం జరిగింది.

## 80 కేజీల గంజాయి తో నలుగురు నిందితులు, ఆటో, బైక్ స్వాధీనం



**కొయ్యూరు ఎస్సై నాగార్జున**

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)అక్టోబర్9:** మన్య ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 80 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని కొయ్యూరు ఎస్సై నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో చీడిపాలెం గ్రామ శివారులో గంజాయి తరలిస్తున్నారని సమాచారంతో తమ సిబ్బందితో వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటోలో జీకే వీధి మండలం ఆర్ వి నగర్ నుండి మైదాన ప్రాంతమైన తునికి మూడు మూటలతో 80 కేజీలు గంజాయి ఆటోలో తరలిస్తున్న నలుగురు వ్యక్తులు వంతల రాజబాబు( 28) వంతల సుబ్బయ్య ( 34) పాంగి సత్తిబాబు (25) కిలో లేరు ( 25) అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు అలాగే వారితో పాటు ఆటో బైకు స్వాధీనం చేసుకుని నలుగురి నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది ఎస్సై నాగార్జున తెలిపారు

## చదువులతల్లికి చిన్నారులచే పూజలు



**కాత్రేనికోన అక్టోబర్ 9 అఖండ భూమి:** శరన్నవరాత్రులలో భాగంగా చిర్రయానం గ్రామంలోని కనకదుర్గ ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ఓలేటి నాగేశ్వరరావు దంపతులచే ప్రముఖ పురోహితులు పెద్దింటి వ్యాసమూర్తిశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషంగా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు సరస్వతీ అలంకారంలో కొలువుదీరిన అమ్మవారికి గ్రామంలోని బాలబాలికలు పాల్గొని జ్ఞానాన్ని విద్యని ప్రసాదించాలని అమ్మని వేడుకుంటూ పుస్తకాలు పెన్నులు పెట్టి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తోబాటు మాజీ సర్పంచ్ అంగాని నరసింహమూర్తి పూజారి వర్మ లక్ష్మీ నాగరాజు స్రవంతి మైధిలి సంగీత దశరధుడు లతో బాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన ఆహారం

### రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆర్టీఎల్ ప్రకాష్



**వేపాడ అక్టోబర్ 9 (అఖండభూమి):** ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని ఆర్టిఎల్ ప్రకాష్ తెలిపారు. మండల కేంద్రం వేపాడ వెలుగు కార్యాలయంలో నిర్వహిస్తున్న రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సమాఖ్యలోని ప్రతి సభ్యురాలు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, అలాగే ప్రతి ఒక్కరూ ఆ దిశగా ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించేలా చైతన్య పర్చాలన్నారు. తద్వారా అందరూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతులు కావాలన్నారు. అలాగే మండలంలోని కేఆర్ పేట గ్రామంలో దుంగల దేముడు ఏటీఎం మోడల్ వేయగా, రాయుడుపేట గ్రామంలో ఫార్మర్ సైంటిస్ట్ కర్రి వసంత వేసిన ఏటిఎం మోడల్ ను సందర్శించి తద్వారా వస్తున్న ఆదాయాన్ని పరిశీలించారు. ఆయా మోడల్ లో వేసిన 21రకాల పంటలను పరిశీలించారు.సాధ్యమైనంత వరకూ ఇటువంటి మోడల్ పంటలను వేసి లబ్ది పొందాలని సూచించారు.మండలంలో గల ప్రతి క్యాడర్ కూడా ఏటిఎం మోడల్ పంటలు వేసేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో గల ఐదుగురు రైతులను చైతన్య పర్చి ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించేలా అడుగులు వేయాలని కోరారు.ం

## మారిక రోడ్డు కోసం ఎంపీడీఓ కార్యాలయం ముట్టడికి సిద్ధం



సిపిఎం జిల్లా నాయకుడు చల్లా జగన్ పిలుపు.

**వేపాడ, అక్టోబర్ 9 (అఖండభూమి):** మండలంలోని కరకవలస పంచాయతీలో గల గిరి శిఖర గ్రామం మారికకు రోడ్డు నిర్మించాలని గత కొన్ని సంవత్సరాలగా ఆందోళన నిర్వహించిన అధికారుల్లో చలనం లేకపోవడంతో సెప్టెంబర్ మొదటి వారంలో గిరిజనులతో వేపాడ ఎంపీడీఓ కార్యాలయం ముందు వంటా - వార్పుతో సిద్ధంగా ఉండాలని సిపిఎం జిల్లా నాయకుడు,ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ గిరిజనులకు పిలుపునిచ్చారు. మంగళవారం,బుధవారం మారిక గ్రామాల్లో పర్యటన చేసి వారితో అక్కడే ఆందోళన నిర్వహిచారన్నారు.గిరిజనల రహదారి కష్టాలను,భూసమస్యలను విద్య,వైద్యం వంటి సమస్యలను అడిగి తెలుసుకొని అన్నింటికీ అసలు సమస్య రోడ్డే కనుక రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేసారు.20 రోజులలో పనులు ప్రారంభించని యెడల ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించడం తప్పదని హెచ్చరించారు.కరోనా అని కొన్నేళ్లు, పులి అనికొన్నేళ్లు పనులు చేపట్టలేదని తెలిపారు. 4 కిలోమీటర్లు జంగిల్ తీసి గ్రామానికి అటునుంచి 4 కిలోమీటర్లు దూరం రోడ్డుకి డబ్బులే కేటాయంచలేదన్నారు.అనుమతులు లేవని కాంట్రాక్టర్ చెపుతున్నారంటే ఈ రోడ్డు పరిస్థితి ఏమిటో తెలీక గిరిజనులు ఆందోళనలో ఉన్నారని అన్నారు.ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం విరమించుకోమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు జి.అప్పారావు,సిపిఎం పార్టీ కార్యదర్శి గెమ్మెలబాబురావు,అప్పలనాయుడు,అశు అర్జున్,ఆనంద్, వెంకరావు,శ్రీను,కృష్ణల తోపాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాపట్ల రూరల్ లో కిలాడి ఖాకీలు చాటి లేరు వీరికేవ్వరు




**బాపట్ల క్రైమ్ బ్యూరో అక్టోబర్ 9 (అఖండ భూమి) :** బాపట్ల జిల్లా రూరల్ లో కిలాడి ఖాకీలు చాటి లేరు వీరికేవ్వరు ఒకరు ఎమ్మెల్యే పేరు తో మరొకరు తన సామాజిక వర్గం పేరుతో కేసుల బెదిరింపులు పేరు పక్కన రాజు ఉండే ఒక హెడ్ స్థానిక ఎమ్మెల్యే మా ఊరు మేము ఎంత చెప్తే అంతే. కులం కార్డుతో తోటి రక్షక బటలను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్న ఒక ఉత్తమ రక్షక భటుడు ఈ ఇద్దరు రూరల్ రక్షకబటులు అటు చట్టం పవర్ తోటి ఇటు ఎమ్మెల్యే పేరుతోటి రూరల్ లో చేస్తున్న దందాలు ప్రోత్సహిస్తున్న ఇల్లీగల్ ఆక్టివిటీస్ ప్రతి కేసు సెటిల్మెంట్ దిశగా ఈ ఇద్దరు సొమ్ము చేసుకుంటున్నా వైనం అందిన వారికి దోచుకో అందకపోతే కేస్ ఫైల్ చేపిస్తామంటూ బెదిరింపులు న్యూ టెక్నాలజీ ద్వారా సెల్ ఫోన్ రికవరీ లో కూడా చేతివాటం పేకాట ఆడిస్తాం కోడిపందాలు ఆడిస్తాం మమ్మల్ని ఆపేది ఎవరు అడ్డుకునేది ఎవరు? ఎమ్మెల్యే మా సొంత గ్రామం అని ఒకరు ఇంకొకరైతే క్యాస్ట్ అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు పెడతానంటూ బెదిరింపులు ఇంకొకరు రూరల్ ప్రజలను పేకాట కోడి పందాలు ప్రోత్సహిస్తూ సొమ్ము చేసుకుంటున్నా వైనం.లిక్కర్ పేకాట కోడి పందాలు ఆఖరికి బర్రెలు కేసులను సైతం వారిని బెదిరించి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కొన్ని పంచాయతీలు స్టేషన్కు రాకుండానే పరిష్కరిస్తూన్న వైనం ఇసుక ట్రాక్టర్లను సైతం ఇసుకాసురులుతో కొమ్మక్కై సెటిల్ చేసుకోవడం అక్కడ సెట్టెల్ కాని పక్షంలో ట్రాక్టర్లు స్టేషన్ వద్దకు తీసుకువచ్చి ఏ పరిధిలో కేసు రాయాలంటే ఆ పరిధిలో (ఎమ్మార్వో ఆర్డీవో) సపరేట్ రేటు నిర్ణయిస్తున్న వైనం నిన్నటికి నిన్న ఈతేరు గ్రామంలో బత్తుల పున్నయ్య అనే వ్యక్తి వద్ద కొన్ని కోటర్స్ బాటిల్ దొరికినవి అని బాధితుని వదిలేయాలంటే ఎంతో కొంత సమర్పించుకోవాలని లేదంటే కేసు కడతామని బెదిరించి మరి అతని చెంపపై కొట్టడంతో అతను మనస్థాపానికి గురై ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం కొండుబోట్లవారిపాలెంలో కోడిపందాలు ఆడించటం , వారికి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడం ఇద్దరు రక్షకబటులు అక్రమార్కులను రక్షిస్తున్నట్టు వెలుగులోకి వచ్చిన పయనం రక్షించాల్సిన రక్షకబడులే అక్రమాలను ప్రోత్సహిస్తూ ఆందిన వరకు దోచుకుంటున్నటువంటి ఈ భక్షక బట్టలను జిల్లా ఎస్పీ అదే విధంగా స్థానిక శాసనసభ్యులు దృష్టి సారించి ఇలాంటి బక్షకబడుల మీద చట్టపరమైన చర్యలు తీసుకొని రక్షక బటులపై నమ్మకం ఏర్పడే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు

## బెల్లంపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎమ్మార్వో కు మెమోరాండం ఇచ్చిన ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కోడి రమేష్









### కొంతమంది కాంగ్రెస్ నాయకుల రియల్ ఎస్టేట్ బాగోతం చోద్యం చూస్తున్న ఎమ్మెల్యే

**బెల్లంపల్లి అక్టోబర్ 09టఅఖండ భూమిఈ:** బెల్లంపల్లి మండలం ఆకనపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబరు 3 పైకి ప్రభుత్వ అసైన్మెంట్ భూమి నందు పీ ఓ టీ యాక్ట్ 1977,వాల్టా యాక్ట్ 32004 కి విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న రియల్ ఎస్టేట్ ప్లాట్లు అలాగే అక్రమ నిర్మాణాలు తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని, బెల్లంపల్లి మండలం ఆకనపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబరు 3 పైకి ప్రభుత్వ భూమిగా లావని పట్టా భూమిగా రికార్డులో కలదు. అట్టి సర్వే నెంబర్ లో ప్రభుత్వము ఎస్సీ,ఎస్టీ,బీసీ,బడుగు, బలహీన వర్గాలకు వారి ఆర్థిక అభివృద్ధికి సహాయం చేసే ఆలోచనతో భూ పంపిణీ చేసింది.పీఓటీ యాక్ట్ 1977 ప్రకారం ప్రభుత్వం అసైన్మెంట్ ద్వారా పంపిణీ చేసిన భూమిని కేవలం వ్యవసాయానికి మాత్రమే ఉపయోగించాలని అసైన్మెంట్ పొందిన వారి వారసులు వారి వారసులు వారసత్వంగా మాత్రమే అనుభవించాలి అంతేకానీ ఇట్టి భూమిని ఇతరులకు అమ్మడం కానీ కొనడం కానీ నిషిద్ధము, అందులో ఎటువంటి నిర్మాణాలు కూడా చేపట్టడానికి వీలు లేదు. అయితే ప్రస్తుతం బెల్లంపల్లి మండలం ఆకనపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబరు 3 పైకి భూమిలో కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమి అని తెలిసినా బడుగు బలహీన వర్గాలు ఎస్సి ఎస్టి బీసీ ల నుండి పీ ఓ టీ యాక్ట్ 1977 కు విరుద్ధంగా కొనుగోలు చేసి అందులో నాలా యాక్ట్ అనుసరించి ఎటువంటి అనుమతులు ఉండకుండానే ప్లాటింగ్ చేయడానికి డీటీసీపీ అనుమతి లేకుండానే వాల్టా యాక్ట్ 2004 కి విరుద్ధంగా జేసీబీ,ట్రాక్టర్ ల సహాయంతో, మైనింగ్ శాఖ అధికారుల అనుమతి లేకుండానే మట్టిని తరలించి ప్రభుత్వ స్థలంలో ఉన్న చెట్లను తొలగించి చదును చేసి అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారు.ఇట్టి విషయమై గతంలోనే ప్రజా ప్రతినిధులు స్థానిక ఆర్డిఓకు జిల్లా కలెక్టర్ కు లోకాయుక్త నందు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వ అధికారుల మాట వినకుండా తమ ఇష్టానుసారంగ ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విభజించి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కావున తమరిని కోరునది ఏమనగా పీటీఓ యాక్ట్ 1977,నాలా యాక్ట్ అనుసరించి ఎటువంటి అనుమతులు ఉండకుండా, డీటీసీపీ అనుమతి లేకుండా వాల్టా యాక్ట్ 2004 కి విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించి సర్వేనెంబర్ 3పైకి నందు ట్రెంచ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడలీ లేనియెడల భారతీయ జనతా పార్టీ ఎస్సీ మూర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మూర్తి కార్యదర్శి కల్లేపల్లి నవీన్,బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,పట్టణ ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మొడిమడుగుల దీపారాణి,పట్టణ ఉపాధ్యక్షురాలు ఉప్పులేటి స్రవంతి,బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభీష్టం మేరకే భారత్ ఖాదీ బండార్ షోరూం ఏర్పాటు

### భారత్ ఖాదీ బండార్,రవి టెక్స్ టైల్స్ నిర్వాహకులు కత్తుల రవి



**సూర్యాపేట , అక్టోబర్ 09,(అఖండ బూమి) :** వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించడమే లక్ష్య%శీ%గా ఖాదీ బండార్ నూతన వస్త్ర షోరూంని ప్రారంభించినట్లు నిర్వాహకులు కత్తుల రవి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ ఖాదీ బండార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఫాస్టర్ బాబురావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు రవి మాట్లాడుతూ ఖద్దరు వస్త్రాల వినియోగ దారులకు నాణ్యమైన వస్త్రాలను అందించడమే కాక పాటు సరసమైన ధరలకే కోరుకున్న వస్త్రాలు ఈ షోరూ%శీ% లభించనున్నట్లు తెలిపారు. ఇచ్చట ఎమ్మెల్యే ఖాదీ,కాటన్ ఖాదీ,పొందూరు ఖద్దర్,మట్కా ఖద్దర్ లతో పాటు పలు రకాల ఖాదీ బండార్ వస్త్రాలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.గత 20 ఏళ్లుగా వస్త్ర రంగంలో రాణిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్నామని,అదే మాదిరిగానే ఖాదీ బండార్ వస్త్ర ప్రపంచాన్ని కూడా ప్రజలు ఆదరిస్తారని ఆకాంక్షిస్తున్నారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కత్తుల అరుణ,జాన్ మార్క్, గాబ్రియేల్,మీసాల ప్రభుదాస్, ప్రేమ్ కుమార్,చింత జాన్ విల్సన్,పరశురామ్,అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### మరోసారి భారీ వాహనానికి జరిమానా
### రెండవసారి పట్టుబడితే సంబంధిత వ్యాపారి మీద చట్టపరమైన చర్యలు ఎస్సై సాయిరాం వెల్లడి




**సూర్యాపేట, అక్టోబర్ 09,(అఖండ బూమి):** ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో ప్రజలకు, వాహన చోదుకులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ఏప్పటికప్పుడు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు అనేక రకాలుగా చర్యలు చేపడుతున్నారు. భారీ వాహనాలకు టౌన్ పరిధిలోకి ఉదయం తొమ్మిది గంటల దాటిన తర్వాత అనుమతి లేకపోయినా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి టౌన్ లోకి లోడింగ్ తో వచ్చిన భారీ వాహనానికి ట్రాఫిక్ ఎస్ఐ రూ 2,400 జరీమన విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు సమిష్టిగా పని చేస్తున్నామని తెలిపారు. భారీ వాహనాలకు ఉదయం తొమ్మిది దాటిన తర్వాతకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని తేల్చి చెప్పారు. ఐనా సరే కొంతమంది నిబంధనలు అతిక్రమించి. టౌన్ లోకి రావడంతో అనేక రకాలుగా ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందన్నారు. పట్టుబడి జరిమానా విధించిన వాహనాలు రెండవసారి నిబంధనలు అతిక్రమిస్తే సంబంధిత వ్యాపారి మీద కూడా చట్టపరమైన చర్యలు తప్పవాని హెచ్చరించారు.

## కుంకుమ పూజ



**సూర్యాపేట, అక్టోబర్ 09,(అఖండ బూమి):** యండ్లపల్లీ గ్రామం లో సామూహిక కుంకుమార్చన పూజలు శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యండ్లపల్లి గ్రామం లోని శ్రీ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మహిళలు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసు కానిస్టేబుల్ దర్వల్లి రామన్ అకాల మరణానికి సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి అక్టోబర్ 09 (అఖండభూమి):** పోలీస్ కానిస్టేబుల్ ధర్పల్లి రామన్ అకాల మరణానికి జిల్లా ఎస్పీ సింధు శర్మ సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియల నిమిత్తం జిల్లా పోలీసు శాఖ తరపున 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1992 లో పోలీసు శాఖలో నియామకమై జిల్లా పోలీసు శాఖకు ఎనలేని సేవలను అందించారని, రామన్ మరణం వారి కుటుంబానికే కాకుండా జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అన్నారు. రామన్, పి.సి. 1512, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతు బుధవారం ఉదయం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో మృతి చెందడం జరిగిందన్నారు.పోలీస్ శాఖ తరపున రామన్ కుటుంబానికి రావలసిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందే విధంగా చూస్తామని, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.

## డీఎస్సి ఫలితాల్లో ఎంపికైన ఉపాధ్యాయుల నియామకాలు నిలిపివేయాలి



**ఏటూరునాగారం, అక్టోబర్09 (అఖండ భూమి ):** వెంకటాపురం వాజేడు ఏటూరునాగారం మండలాల నుండి,బుధవారం జరగబోయే ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరించక ముందే డీఎస్సీ ఫలితాల్లో ఎంపికైన ఉపాధ్యాయుల ఉద్యోగాలు నిలిపివేయాలని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ,ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళుతున్న గుగ్గిల్ల నరేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్ర, మండలాల అధ్యక్షులు వావిలాల స్వామిమాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యాసం మహేష్ మాదిగ వెంకటాపురం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుద్దేటి సర్వేశ్వరరావు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు పడిదెల సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్.ఏటూరు నాగారం మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ వాజేడు మండల అధ్యక్షులు ఎంఎస్పి వల్లె పోగు రాము మాదిగ ఎమ్మార్పీఎస్ మంగపేట మండల అధ్యక్షులు తదితరులు తరలి వెళ్లారు.

## మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య సహకారంతో..



### విద్యార్థికి 12000 వేలు ఆర్థిక సహాయం అందచేత

**ఏటూరునాగారం, అక్టోబర్ 09( అఖండ భూమి ):** ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాదించిన నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు. పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ, మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య సహాకారంతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న అధ్యక్షతన ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన జనగాం లక్ష్మయ్య కుమారుడు జనగాం రాజేష్ మంచిర్యాలలోని మెడికల్ కాలేజీ లో ఎం.బి.బి.ఎస్ సీట్ సాధించగా విద్యార్థి ప్రతిభను అభినందించి ధనసరి సూర్య 12000/- రూపాయలు ఆర్థిక సహాయం మండల గ్రామ కాంగ్రెస్ నాయకులతో అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎ సి ఎస్ చైర్మన్ దేవులపల్లి విజయ్ కుమార్, కొండగొర్ల మోహన్,సాయిని ప్రవీణ్ కుమార్, జాడి సత్యనారాయణ,ముంద్రతి చిట్టిబాబు,సాయిని శ్రీనివాస్,జాడి వెంకటేష్,గంగరాజు, వలస ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకుపల్లి మంగయ్య మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట, అక్టోబర్ 09(అఖండ బూమి):**సిపిఎం సీనియర్ నాయకులు చెరుకుపల్లి మంగయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అనిసిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పిల్లలమర్రి గ్రామానికి చెందిన చెరుకుపల్లి మంగయ్య(78) అనారోగ్యంతోబాధపడుతూమృతి చెందారు.ఈ సందర్భంగా ఆయన మృతదేహంపైఎర్ర జెండా కప్పి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పిల్లలమర్రి గ్రామంలో నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో చెరుకుపల్లి మంగయ్య పాల్గొన్నారని అన్నారు. అనేక ఇబ్బందులు వచ్చినప్పటికీ వాటికి భయపడకుండా ధైర్యంగా నిలబడి అనేక కష్టాలను ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కడదాకా సిపిఎం పార్టీలో కొనసాగాలని ఆయన సేవలను కొనియాడారు. గ్రామంలో జరిగిన అనేక వ్యవసాయ కార్మిక పోరాటాలలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. పార్టీ నిర్వహించినసభలకు,సమావేశాలకు రెగ్యులర్ గా హాజరవుతూ పార్టీ పట్ల ఆచంచలమైన విశ్వాసం కలిగిన నాయకుడిగా చెరుకుపల్లి మంగయ్య పని చేశారనిఆయనకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నుండి విప్లవ జోహార్లు అర్పిస్తున్నామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులుగా పనిచేస్తూ గ్రామంలో అనేక కూలీ పోరాటాలు చేశారని అన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పిల్లలమర్రి గ్రామంలో నిర్వహించిన భూ పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. పేదలందరికీ ఇండ్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలని జరిగిన పోరాటంలో గ్రామంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత కంకన బదులు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సిపిఎం పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి మేకన బోయిన శేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు మేకన బోయిన సైదమ్మ, సిపిఎం సీనియర్ నాయకులుచెరుకు సత్యం,పిల్లలమర్రిగ్రామ పార్టీ నాయకులు తీగల లింగయ్య, చింతలచెరువు పద్మ, తీగల ఎల్లమ్మమంగయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న విశ్వబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక



**సూర్యాపేట, అక్టోబర్ 09,(అఖండ బూమి):** ఈ నెల 13న జరిగే విశ్వబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదికను అందరు సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్లూరి రవీంద్రాచారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 15నుండి 20సంవత్సరాలలో రెండు తెలుగు రాష్ట్రాలల్లో అనేక కుటుంబ వివాహ సమాచారాలను సేకరించి మన బంధువులకు అందించినట్లు ఆయన తెలిపారు. గత 4 సంవత్సరాలుగా లక్షా ముప్పై వేల కుటుంబ వివరాలను ఫోన్ ద్వారా సేకరించి అవసరం ఉన్నవారికి తెలియజేశామన్నారు.వీటితో సుమారుగా 20నుండి 25వేల సంబంధాలు కుదిరాయన్నారు.పైసా ఖర్చు లేకుండా బిజీగా ఉండే వారికి, తిరుగలేని పేద వారికోసం ఉచితంగా సూర్యాపేట జిల్లా కేంద్రం కిరాణం ఫ్యాన్సీ, మర్చంట్ అసోసియేషన్ భవనంలో ఈ నెల 13వ తేది ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 4.30గంటల వరకు కేవలం విశ్వ బ్రాహ్మణ పంచకులస్తులకు మాత్రమే ఉచిత వివాహ పరిచయ వేదికను పట్టణ కుల పెద్దల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇట్టి సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేయాలని, అలాగే అధిక సంఖ్యలో పాల్గొని వేదికను విజయవంతం చేయాలని ఆయన కోరారు. దాతల సహకారంతో పాల్గొన్నవారికి భోజన వసతి కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9908514792ను సంప్రదించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ముదిమాణిక్యం వీర బ్రహ్మాచారి, నాగవెల్లి బ్రహ్మయ్య, బాణాల శ్రీనివాస్, వీరండి సీతారామా చారి, సలేంద్రాచారి, పరిపూర్ణాచారి,రంగు దిలీప్ కుమార్, తంగెల్లపల్లి మధుకర్, కొండ గూడూరి లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సద్దుల బతుకమ్మ



కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9,( అఖండ భూమి):** నేడు సద్దుల బతుకమ్మ పండు గ తెలంగాణకే పరిమితమైనప్ర కృతిపండుగ.ఆశ్వయుజమాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులుజరుపుకుంటారు.తెలంగాణ ఉద్యమంలో దీని ప్రా ధాన్యతపెరిగిరాష్ట్రపండుగగాజరుపుకుంటున్నాం.పువ్వులనే పూజించే విధానం ఈ పం డుగ విశిష్టత.గత వెయ్యి సం త్సరా ల నుండి బతుకమ్మ ను గౌరిగా పూజిస్తున్నారు.తెలం గాణ ప్రజలు వర్షాకాలం చివర లో శీత కాలంప్రారంభలోవస్తుం ది. దసరాకు ఒక్కటిరెండురోజు ల తేడాలో వస్తుంది. ఇప్పుడు గురువారంనాడు జరుపుకుం టున్నారు.తెలంగాణఉద్యమం లో ఒక ఉత్తేజం కల్గించి రాష్ట్ర సాధనలో కీలకపాత్రవహించింది. నేడువిదేశాల్లోసైతం ఆడు తున్నారు విమల,సంధ్య అక్క వామపక్ష భావజాలం ఉన్న వారు బడుగుల బతుక మ్మ ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఒక్క ప్పుడు రెడ్డిల బతుకమ్మ, కాపు ల బతుకమ్మ ,కుర్మోళ్ల బతు కమ్మ అంటూ కులాల వారిగా ఉండేవి. కొన్ని కులాలు వారు ఎస్.సిఎస్.టిలుఆడేవారు కాదు.నేటి ఉద్యమ ఫలితం గా వారి వారి అస్తిత్వపు గీటు రాయిగా మరి బతుకమ్మ అం దరిపండుగఅయింది.ఈపండు గకు రెండు కథలు ప్రాచుర్యం లో ఉన్నాయి. బట్టు రాజుచోళ దేశాన్ని పారిపాలించే వారుఅం దులోధర్మంతోకూడినవాడు.ఒక యుద్ధంలో అన్నికోల్పోయి భార్య సత్యవతి తో అడవుల కు వెళ్లినదు.మహాలక్ష్మిని తప స్సుతో మెప్పించెను.అప్పుడు సాక్షిత్కరించిన లక్షిమి నీకు ఏ మి వరం కావాలనికోరింది.నీవే నా గర్భం లో జనించాలని కోర గా సమ్మతించి తదస్తు అని ఆరోగ్యంగా బతుకమ్మ అని ది వించింది. బతుకుమ్మ గా పిలు చుకొని తిరిగి వారి రాజ్యాన్ని పొంది ఆనందంగా జీవించారు క్రీస్తు శకం 997 వేములవాడ చాళుక్యులు పారిపాలించే వా రు. వారు వేములవాడ రాజ రాజేశ్వరుణ్ణి బాగా ఆరాధించే వారు ఆపదలో ఉన్నప్పుడు వారు రాజేశ్వరి మాతను ప్రా ర్ధించే వారు .స్వయంగా క్రీస్తు శకం 1006 బారి శివలింగాన్ని ప్రతిష్టించారు.నిజాంనవాబులదురగతలను జానపదుల రూ పంలో స్త్రీలు పాడుకునే వారు. తమ శ్రమ ను హక్కులను లిపి లేని పాటలుజనపధాలరూపం లో పాడుకునే వారు. తెలం గా ణ ఏర్పడ్డ తర్వాత బతుకమ్మ చీరల పంపిణీ,తెలంగాణజాగృ తి ద్వారా కవిత అద్వర్యం లో విశ్వవ్యాప్తితం అయ్యింది.ఈ పండుగనేడుపోటపోటీగాజరుపుకుంటున్నారుఆ రోజు భక్తి శ్రద్ధలతో జరు పుకుంటే నేడు బతుకమ్మ ఆడే తీరే మారిం ది.డి.జెపాటలకుఅనుగుణంగా విభిన్న స్టెప్పుల తో ఆడు తున్నారుచింతపండుపులుపుసద్ది,కరియలు,కొబ్బరి సద్ది వీలును బట్టి



5 రకాల సద్దులు చేస్తారు.అష్టమి రోజు గ్రామ కూడలిలో పేర్చి ఊర్లో డప్పు చప్పట్లతో బతుకమ్మలు ఒక దగ్గర పెట్టి ఆడి గ్రామ చెరువులోనిమజ్జనంచేసిముత్తైదువులు ఒక్కరు వాయినాలు ఇచ్చుకుంటారు. పెళ్లి అయిన ఆడపిల్లలను ఇంటికి అతి తు లుగా పిలు చుకొని చీర సారె పెడతారు.ఒక అస్తిత్వ ప్రతికై ప్రకృతి ఎన్నో ఇచ్చింది. తిరిగి దానికే ఇవ్వాలి అనే స్పృహను బతుకమ్మతెలుపుతుంది.బతుకు నేర్పేఅమ్మబతుకమ్మ.రేపటి తారనికిజాగ్రత్తగానేర్పుదాంఆరోగ్య,ఐశ్వర్య,ఉద్యమ,సంస్కృ తి నేపథ్యంగల బతు కమ్మ సాంఘిక అసమాన తలకు దూరంగా ఏకత్వానికి తెచ్చింది అనే దానిలో సందే హంలేదు.

## ఏజెన్సీలో వైద్యంపై ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టాలి

### సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డి
### భగవందాస్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి...
### సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి
### కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపుతున్న మహాసభలు




**భద్రాచలం,అక్టోబర్ 07(అఖండభూమి):** 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ వైద్యం అందక ఆదివాసి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి అంటే ప్రభుత్వ వైద్యంపై పాలకులకు ఉన్న శ్రద్ధ ఏమిటో స్పష్టమవుతుందని. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి భద్రాచలం ఏజెన్సీ వైద్యంపై దృష్టి సారించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం భగవాన్దాస్ కాలనీ శాఖ మహాసభ సందర్భంగా ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నరసారెడ్డి మాట్లాడుతూ...నాలుగు రాష్ట్రాలకి కేంద్రంగా ఉన్న భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఈ ప్రాంత ఆదివాసి ప్రజలతోపాటు బడుగు బలహీన వర్గా ప్రజలు ప్రభుత్వ వైద్యానికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్న నేపథ్యంలో భద్రాచలం వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి వైద్యులు వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించి ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.పట్టణంలోని ఎంతో చరిత్ర గల భగవందస్ కాలనీలో నేటికీ స్థానిక సమస్యలు తాండమాడుతున్నాయని ఆ సమస్యలపై ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ పట్టం కలిసి గడ్డం స్వామి డిమాండ్ చేశారు.సిపిఐ ఎం ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన సున్నం రాజయ్య,మీడియం బాబురావు ఎంపీటీసీగా సేవలందించిన గజ్జల కృపావతి జడ్పిటిసి ప్రభావతి నిధులతో భగవాన్ దాస్ కాలనీలో రోడ్లు డ్రైన్లు విద్యుత్ సౌకర్యాలు కల్పించామని స్వామి గుర్తు చేశారు.గత ఆరేళ్ల నుండి భగవంతసు కాలనీ అభివృద్ధికి దూరమవుతుందని ప్రజాప్రతినిధులు వెంటనే భవన స్కానింగ్ లో పర్యటించి సమస్య పరిష్కారం కృషి చేయాలని కోరారు. పట్టణంలోని 20 వార్డు పరిధిలో ఉత్సాహ వాతావరణంలో కొనసాగుతున్న శాఖ మహాసభలు పార్టీ కార్యకర్తలలో నూతన జోషిని నింపుతున్నాయని రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు ఈ మహాసభలు కార్యక్రమాలను రూపొందిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు,నాదెండ్ల లీలావతి,సిపిఎం సీనియర్ నాయకులు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గజ్జల కృపావతి,పట్టణ కమిటీ సభ్యులు నకిరేకట్టి నాగరాజు,కోరాడ శ్రీనివాస్ స్థానిక సభ్యులు పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పెండింగ్ లో ఉన్న ల్యాండ్ రెగ్యులేషన్ పథకం క్రింద
# ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి
### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (అఖండ భూమి):** బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, రెవిన్యూ, పంచాయతీ, నీటి పారుదల శాఖల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద వచ్చిన అర్జీలను పరిశీలించి క్షేత్ర పర్యటనలు చేసి ఆయా భూములను సర్వే నెంబర్ ల వారీగా పరిశీలించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చే వారంలో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అప్పటి లోగా క్షేత్ర పర్యటనలు చేసి ఇంప్రూవ్మెంట్ కనబరచాలని తెలిపారు. మండలాలు, మున్సిపాలిటీ లో వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇరిగేషన్ సి.ఈ. శ్రీనివాస్, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, %ఐుజూూ% , మండల పరిషత్ అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఏఈఈ లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో
# వికలాంగులకు వీల్ చైర్స్ అందించిన
### ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్



ఏటూరునాగారం, అక్టోబర్09 (అఖండ భూమి ): గత అయిదు రోజులుగా పర్యావరణ పరిరక్షణ అవగాహన పై నిర్వహిస్తున్న హెచ్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా బుధవారం ములుగు జిల్లా పోలీస్, ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ తో ఛారిటీ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా పోలీస్ శాఖ విజయం సాధించారు. ములుగు జిల్లా పోలీస్ తరుపున ముగ్గురు వికలాంగులకు వీల్ చైర్స్ జిల్లా ఎస్ పి డాక్టర్ శబరీష్ ఉచితంగా పంపిణి చేయటం జరిగింది. ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు దనసరి సూర్య హెూప్ సంస్థ కార్యక్రమాలకు 20,000/- రూపాయలు విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలభారిన పడకుండా ఉండడానికి క్రిడలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. హెూప్ సంస్థ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయి అని మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దనసరి సూర్య ,జిల్లా పోలీస్ అధికారులు ,హెూప్ స్వచ్చంధ సంస్థ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం
## ప్రతీ మహిళా కష్టపడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (అఖండ భూమి):** బుధవారం రోజున కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళాశక్తి కార్యక్రమాన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబం, పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాపార రంగంలో రాణించాలని తెలిపారు. బతుకమ్మ కార్యక్రమంలో మహిళలు పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం ఉత్తమ మహిళా సంఘాలకు కలెక్టర్ బహుమతులను అందించారు. మొదటి బహుమతి బిక్కనూర్ మండలం మహిళా సంఘం, ద్వితీయ బహుమతి మాచారెడ్డి మండలం మహిళా సంఘం, తృతీయ బహుమతి సదాశివ నగర్ మండలం మహిళా సంఘం లకు బహుమతులు సాధించారు. ఈ వేడుకల్లో 10 మండలాలు నుండి సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు. అంతకుముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మహిళలతో బతుకమ్మ ఆట్లు ఆడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే బతుకమ్మ పాటలు, ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, సి.పి.ఒ. రాజారాం, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు రాజమణి , డి.పి.ఎం. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో మాదిగ అభ్యర్థులకు అన్యాయం
### ఎస్సీ వర్గీకరణ అమలుకాకుండానే డీఎస్సీ ఫలితాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9(అఖండ భూమి):** డీఎస్సీలో మాదిగ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైల్వే కమాన్ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రావడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ అమలుకాకుండానే డీఎస్సీ ఫలితాలు ప్రకటించడంతో మాదిగ, మాదిగ ఉపకుల అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గాని లక్ష్మి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వెంకటరమణ, మాచారెడ్డి మండల అధ్యక్షులు బట్ట రమేష్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కొరకు గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాటం ద్వారానే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గం చేయాలని చెప్పిందని, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గత రెండు నెలల క్రితం అసెంబ్లీ సాక్షిగా వెంటనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడంతో ఎమ్మార్పీఎస్ విద్యార్థులకు అన్యాయం జరిగిందని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు, బాన్సువాడ అధ్యక్షులు బాల్ రాజు, రామారెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు లావణ్య, సురేష్, కాశిరం, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఇళ్లను తొలగించాల నడం మూర?త్వం..
### కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించుకోవాలని దాస్ డిమాండ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 09 (అఖండ భూమి):** ఆర్మూర్ నిజాంసాగర్ ప్రధాన కాలువ తో పాటు వెంకటేశ్వర కాలనీ నుంచి పెర్కిట్ వరకు గల సబ్కెనల్ స్థలంలో పేదలు నిర్మాణం చేసుకున్న ఇండ్లను తొలగించాలని అన్వేష్ రెడ్డి కలెక్టర్కు ఫిర్యాదు చేయడం మూర?త్వమని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి అన్నారు. పట్టణంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో దాసు బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. అన్వేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ఒక్కసారి పేదల డబుల్ బెడ్ రూమ్ ల కోసం మాట్లాడని వ్యక్తి సబ్ కెనాల్ స్థలాల్లో పేదలు నిర్మించుకున్న ఇండ్లను తొలగించాలని కలెక్టర్కు ఫిర్యాదు చేయడం మూర?త్వమని ఆరోపించారు. గతంలో కలెక్టర్ రామాంజనేయులు పేదల జోలికి వస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారని ఆయన గుర్తు చేశారు. పేదలకు ప్రభుత్వ పథంలో ఇల్లు ఇప్పిస్తామని సర్వే చేసి హద్దులు పాటించారని దాస్ తెలిపారు. డిస్ట్రిబ్యూటర్ నెంబర్ 82/2/1 సబ్ కెనాల్ ద్వారా నీళ్లు రాక అనేక సంవత్సరాలు అవుతుందని. పేదలు నిర్మించుకున్న ఇళ్ల కారణంగా సాగునీరు అందడం లేదని అసత్య ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. పేదల జోలికి వస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సూర్య శివాజీ. ప్రిన్స్. వెంకటేష్. మాగ్దుమ్ పటేల్. సయ్యద్ ఇస్మాయిల్. ప్రతాప్. ఫరీద్. అలీ. సాయిరాం. వర్ణ రెడ్డి. లతీఫ్. పాషా. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ లో ఘనంగా ఆయుధపూజ



నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 09 (అఖండభూమి):** హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు.ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పి టి.సాయిమనోహర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా బుధవారం ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీసీ కెమెరా ల ఏర్పాటు అవశ్యక్త
# గురించి అవహగాహ కార్యక్రమం



### ముఖ్యతిధిగా ఏసిపీ రవికుమార్

**బెల్లంపల్లి అక్టోబర్ 09టఅఖండ భూమిఊ:** బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాల్ టెక్స్ఏరియా లోని ప్రజలు మరియు షాప్ ఓనర్ తో బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ ఆఫ్జలుద్దీన్, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ కే. మహేందర్ సీసీ కెమెరాల ఏర్పాటు అవశ్యక్త గురించి అవహగాహ కార్యక్రమం ఏర్పాటు చేసినారు.ఇట్టి కార్యక్రమంకి ముఖ్య అతిధి గా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరు అయ్యి మాట్లాడుతూ...పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం నేరలా అదుపులో ఎంతగానో తోడ్పడుతుందని సంఘ విద్రోహ శక్తుల కదలికలను పసి గట్టడంలో నిఘా నేత్రాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీస్ ల తో సమానమని ఎంత చాక చక్యంగా చేసిన నేరాన్ని కూడా క్షణలల్లో వెలుగులోకి తీసుకరావడంలో ఈ మూడో నేత్రం కీలక పాత్ర పోషిస్తుందని ఇలా నేరలా అదుపు నిందితుల గుర్తింపు ఆకాతాయి ల అల్లరులకు అడ్డు కట్ట కూడా వెయ్యవచ్చని ఇలా సీసీ కెమెరా ల ప్రాధాన్యత ను గుర్తించి తమ తమ కాలనీ అలాగే షాప్ ల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ ఆఫ్జలుద్దీన్,బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ కే.మహేందర్ సిబ్బంది హాజరు తదితరులు అయ్యారు...

# పి ఆర్ టి యు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా పి. రాణి
### రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆకుల గంగాధర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 09 (అఖండ భూమి):** జక్రంపల్లి మండలం బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఏ. గంగాధర్. పి రాణి పి ఆర్ టి యు రాష్ట్రస్థాయి ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికయ్యారు. అక్టోబర్ 7. 8 తేదీల్లో హైదరాబాదులో జరిగిన 35వ. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో గంగాధర్. రాణిలను రాష్ట్ర కార్యవర్గంలోకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. ఉపాధ్యాయిని. ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు. ఉపాధ్యాయ బృందాలకు మరిన్ని సౌకర్యాలు కల్పించబడాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పదవి అందుకోవడం ఎంతో సంతృప్తిగా ఉందని. అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ. ఉపాధ్యాయ బృందానికి మేలు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాణి మాట్లాడుతూ తనకు రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలుగా నియమించినందుకు పిఆర్టియుకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలపై గ్రామ ప్రజలకు మరింత అసత్తిని పెంపొందించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమల మాట్లాడుతూ నూతన పిఆర్టియు ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి పాఠశాల అభివృద్ధి పథంలో ఉంచుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని. ఉపాధ్యాయులు. బోధనేతర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

# పర్ఫెక్ట్ ప్లాన్ ప్రకారమే (ఆ) పెద్దమనిషి అర్ధరాత్రి హంగామా
### సీసీ కెమెరాలు హాఫ్ చేసి ఘాతుకానికి ఒడిగట్టినట్టు సమాచారం..?
### గురువారం సమావేశంలో ఆ పెద్ద మనిషిని పంథాలు నిలదీస్తాయా..?
### ఒకవేళ ఆ పెద్ద మనిషిని దించేస్తే.. నాలుగు నెలల ఆపద్ధర్మ ఎవరు..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 09 (అఖండ భూమి):** ఆర్మూర్ గత నెల 25న. మున్సిపల్ పరిధి 35వ. వార్డుకు చెందిన ఆ పెద్దమనిషి పర్ఫెక్ట్ ప్లాన్ ప్రకారం సీసీ కెమెరాలను హాఫ్ చేసి అర్ధరాత్రి ఆ ఘాతుకానికి ఓడి కట్టినట్టు తెలిసింది..? బాధితులు 100కు కాల్ చేయడానికి ప్రయత్నించగా అప్పటికే విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నట్లు హున్నాబాద్ కాలనీవాసులు చెప్పుకుం టున్నారు..? పోలీసులు చేరుకోకముందే ఆ పెద్దమనిషికి దేహశుద్ధి చేస్తే అక్కడి నుండి ఆ పెద్దమనిషి తప్పించుకున్నట్లు ఆలస్యంగా తెలిసింది..? బాధితులు 25న. అర్ధరాత్రి మూడు మూడున్నర గంటల ప్రాంతంలో బాధిత కుటుంబ సభ్యులు నలుగురు కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఇంతవరకు కేసు నమోదు చేయలేదని చెప్పుకుంటున్నట్టు సమాచారం..? గురువారం జరుగుతున్న సమావేశంలో కొన్ని పంథాలవారు ఆ పెద్దమనిషి కూర్చుని లాగేసేందుకు పట్టుబట్టినట్లు సమాచారం..? ఒకవేళ ఆ పెద్దమనిషిని దించేస్తే. నాలుగు నెలల ఆపద్ధర్మ ఎవరని పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది..?

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకూడదు
### సంఘ విద్రోహ శక్తులకు సహకరించకూడదు. గ్రామాలలోజి
### శాంతియుత వాతావరణంలో ఐక్యతగా దసరా ఉత్సవాలు జరుపుకోవాలి
### సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్సై .ఎస్కే తాజుద్దీన్.





**ఏటూరునాగారం,అక్టోబర్ 09(అఖండ భూమి ):** చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరూ కూడా చేయకూడదనీ సంఘ విద్రోహ శక్తులకు ఎవరూ సహకరించకూడదనీ గ్రామాలలోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని గ్రామాలలోజిశాంతియుత వాతావరణంలో ఐక్యతగా అందరూ కలిసి మెలిసి దసరా ఉత్సవాలు జరుపుకోవాలని, సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై .ఎస్కే తాజుద్దీన్.లు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం మాజీ నక్సలైట్లు సాంభూతిపరులకు. కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రస్తుతం వారు ఎవరెవరు ఏం పనులు చేస్తున్నారు వారి యొక్క జీవన ఆధారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎవరిని బెదిరింపులకు గురి చేయకూడదని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే చూస్తూ ఊరుకునేది లేదని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దుర్గాదేవికి 21 లక్షలతో అలంకరణ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 09 (అఖండ భూమి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్లో ఇండియన్ బాయ్స్ ఆధ్వర్యంలో దుర్గాదేవిని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. బుధవారం దుర్గాదేవి కి 21 లక్షల రూపాయలతో చక్కగా అలంకరించారు. దుర్గాదేవి కటాక్షం ప్రజలందరిపై ఉండాలని స్థానిక కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి. చంద్రశేఖర్. ప్రసాద్. నాగరాజు. రామకృష్ణ. జగదీష్. నాగేష్. భూమేష్. కిట్టు. నితిన్. శివ. నవనీత్ లు ఆకాంక్షించారు.

## గౌడ వృత్తిలో కొనసాగుతున్న
# వారికి రక్షణ కవచం అందచేత




**ములుగు,అక్టోబర్ 09(అఖండ భూమి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ వృత్తిలో కొనసాగుతున్న వారిని కంటికి రెప్పలా కాపాడాలనే,ఆలోచనతో వారికి రక్ష కవచాన్ని ములుగు జిల్లా బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కార్యాలయం వద్ద అందజేయడం జరిగింది. మిగతా వారికి కూడ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపినారు.వారు మాట్లాడుతూ గౌడ వృత్తిలో కొనసాగుతున్న వారి సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎన్నో ఆలోచనలు చేస్తుందని, భవిష్యత్తులో కూడా వారి ఉపాధిని కాపాడే విధంగా వివిధ ప్రణాళికలు ఉన్నట్లు తెలిపినారు.

## చండి యాగంలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్







**బెల్లంపల్లి అక్టోబర్ 09టఅఖండ భూమి:** దేవి నవరాత్రులను పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణ కన్నల చివారులో గల బంగారి మైసమ్మ అమ్మవారి దేవాలయంలో చండియాగం పూజలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి జె.ముఖేష్,సీనియర్ లాయర్లు పూజలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ ముకేష్ మాట్లాడుతూ... బెల్లంపల్లి నియోజిక వర్గ ప్రజలందరు సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో,ఉండాలని రాబోయే విజయదశమి జీవితాల్లో వెలుగులు నిప్పాలని వారు కోరుకున్నారు.అలాగే అందరు పండుగలో ఎలాంటి గొడవలకు తవివ్వకుండా జరుపుకోవాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ గెల్లి రాజలింగు,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి కె.కుమార్ స్వామి,ఆలయ ట్రెజరర్ అనుముల సత్యనారాయణ,అలాగే కమిటీ సభ్యులు ఎమ్.రమేష్,పి.శ్రీనివాస్,సాగర్ల స్వామి,తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 10 10 2024

# పార్సల్ వాహనం గుద్ది వ్యక్తి దుర్మరణం



ఎస్ రాయవరం మండలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 9 మండలంలో: బుధవారం సుమారు 6:30 గంటల సమయంలో పెనుగోల్లు రోడ్డు దగ్గరలో వైపున తుని నుండి వైజాగ్ వెళుతున్న పార్సల్ వెహికల్ ఎ పి 39. 6066 గల వాహనం భీమరాజు అప్పారావు తండ్రి అప్పన్న 46 సంవత్సరాలు కులం కాపు సోముదేవపల్లి గ్రామానికి చెందిన వ్యక్తినీ రోడ్డు దాటుతుండగా గుద్దడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసు వారు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతి దేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది అనీ ఎస్ ఐ విభీషణరావు పేర్కొన్నారు.

# అల్లూరి జిల్లా పాడేరు కేంద్రాన్ని నర్సీపట్నం కేంద్రంగా ప్రకటిస్తే ఉద్యమానికి సిద్ధం

### చింతపల్లి మాజీ ఏఎంసి కమిటీ చైర్మన్ జైతి రాజులమ్మ



అక్టోబర్ 09 (అఖండభూమి): దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకొని వెనుకబడిన గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అల్లూరి జిల్లా ప్రకటించి జిల్లా పాడేరు కేంద్రం పాడేరు కేంద్రం గా ఉండడం వల్ల గిరిజన ప్రాంత ప్రజలకు జిల్లా అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దానిని నర్సీపట్నం తరలిస్తే ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని చింతపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి రాజులమ్మ హెచ్చరించారు ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా నర్సీపట్నం తరలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరు జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు పలు సంఘాలు ఏకమై తీవ్ర స్థాయిలో ఉద్యమం పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో చేపడతామని అన్నారు అనేక ఏళ్లుగా అభివృద్ధి చెందని గిరిజన ప్రాంతం స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అయినా అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడిన ప్రాంతాలు గిరిజన ప్రాంతం అలాంటి ప్రాంతం ఒక జిల్లాగా ఏర్పడి ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుంది అన్నారు అలాంటి తలను అదే అల్లూరి జిల్లా అని నర్సీపట్నం కేంద్రక తరలిస్తే సహించబోమని ఆమె పేర్కొన్నారు గిరిజన ప్రాంతం ప్రజల బాగుపడడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని అందుకే ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం గిరిజన ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా గిరిజనులకు అణచివేసే ప్రయత్నాలు ఆపాలని ఆమె డిమాండ్ చేశారు లేకుంటే ఉద్యమం మాత్రం తీవ్ర స్థాయిలో ఉంటాదని హెచ్చరించారు

# శరన్నవరాత్రులు ఉత్సవాల్లో జోగుంపేట లో భారీ అన్న సమరాధన వేలాదిగా తరలివచ్చిన భక్తులు





గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 9 (అఖండ భూమి): అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో గల జోగుంపేట గ్రామంలో శివగిరి కొండపై వెలసిన శ్రీశ్రీ శ్రీ దుర్గాదేవి అమ్మవారి గుడి దగ్గర పూజా కార్యక్రమంలో అర్చనలు అభిషేకాలు మొక్కులు తీర్చుకున్నారు ఆలయ కమిటీ ధర్మకర్త నిరుద్యోగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నిరుద్యోగి శ్రీనివాసరావు వెంకటలక్ష్మి దంపతులు మాట్లాడుతూ యొక్క అమ్మవారి శరన్నవరాత్రులు కార్యక్రమంలో భాగంగా ఈరోజు భారీ అన్న సమరాధనా కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు మహిళలు అందరి సహాయ సహకారాలతో అమ్మవారి ప్రసాదాన్ని భక్తులందరూ వేలాదిమంది విచ్చేసి ఈ యొక్క ప్రసాదాన్ని సేకరించి అమ్మవారి ఆశీస్సులు పొంది ఉన్నారని శ్రీనివాస రావు అన్నారు

# వికాస ద్వారా ఉద్యోగాలు...

### కలెక్టర్ చేతుల మీదుగా అపాయింట్మెంట్లు....






అమలాపురం అక్టోబర్ 09 (అఖండభూమి): జిల్లా వికాస కార్యాలయంలో వైభవ్ జువెలరీ ఉద్యోగాల భర్తీ కొరకు ఏర్పాటుచేసిన ఉద్యోగ మేళాలో 172 మంది అభ్యర్థు లు హాజరు కాగా 31 మంది అభ్యర్థులు వివిధ కేటగిరీలకు సంబంధించి ఎంపికయ్యారు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా అప్పాయింట్మెంట్ లెటర్లు ఇవ్వడం జరిగింది ఉద్యోగం పొందిన ప్రతి అభ్యర్థిని మహేష్ కుమార్ అభినందించి ఇంకా మంచి ఉన్నత స్థానాలు అధిరోహించాలని వారిని కోరా రు ఇటువంటి జాబ్ మేళాలు ఏర్పాటు కృషి చేసిన వికాస వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి,వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె లచ్చారావు, జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ . వైభవ్ జ్యువెలర్స్ హెచ్ అర్ టీం తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గమ్మ గరగలు ఊరేగింపు

### సరస్వతి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

### ఆలయ ధర్మకర్త ఎం వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో



కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 9: దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను కొయ్యూరు దుర్గమ్మ ఆలయంలో భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు బుధవారం దుర్గమ్మ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఎం వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, మేడిబోయిన చిన్న, మట్టపర్తి రాజు రాజశేఖర్ ప్రభుదాస్ బాలరాజు తదితరులు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో భవాని మాల ధారణ భక్తులు మహిళలు అమ్మవారి గరగలను మేళ తాళాలు డప్పు వాయిద్యాల నడుమ కోలాహలంగా ఊరేగించి ఆలయంలో ఉంచారు. సరస్వతి దేవి అవతారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనం ఇవ్వటంతో అధిక సంఖ్యలో విద్యార్థులు ఆలయంలో సరస్వతీ పూజ గావించారు. గరగల ఊరేగింపు భక్తుల కోలాహలంతో ఆలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# డొంకాడ గ్రామానికిలు ఇచ్చి,ఇళ్ళు మంజూరు చేయాలి-సిపిఎం డిమాండ్





గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 9 (అఖండ భూమి): అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం,డొంకాడ గ్రామంజనరల్ బాడీ సమావేశం లో సిపిఎం జిల్లా కమిటి సబ్యుడు అడిగర్ల రాజు మాట్లాడుతూ,అటవీ హక్కుల చట్టం ప్రకారం డొంకాడ లో నివాసం ఉంటున్నా వారికి ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం ప్రకారం పారెస్టు శాఖ నుండి %ప్రాజ% లు ఇచ్చి,ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. అనేక ఎళ్ళు గా డొంకాడ లో నివాసం ఉంటున్నా గిరిజనలకు,జీవనాధారంకు సంబదం లేకుండా ఎక్కడో ఇళ్ళు మంజూరు చేయడం సరికాదు. గిరిజన హేతర్లుకు మైనింగలకు అనుమతులు ఇస్తున్నా ప్రభుత్వం నివాసాలకు ఎందుకు ఇవ్వరు అని ప్రశ్నిస్తున్నాము. గిరిజనల జీవనాధారం ఎక్కడ ఉంటే అక్కడ ఇళ్ళు మంజూరు చేయాలి.లేకుంటే రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడతాం. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి టి. సత్తిబాబు,దాసు,సుబ్బావు,పాండురాజు,రాము,బాస్కరరావులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా దినోత్సవం శుభాకాంక్షలు కార్యక్రమం




నర్సీపట్నం, అక్టోబర్-9( అఖండ భూమి ): ప్రతి ఏడాది- తపాలా దినోత్సవం ను అక్టోబర్-9 న జరుపుతుంటారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రాని రోజుల నుంచి ఎన్నో దశాబ్దాలుగా మానవాళికి సేవలందిస్తూ వస్తున్న విభాగం " తపాలా శాఖ '. అలాంటి తపాలా శాఖలో అలనాటి సర్వీసు చేసిన వారి లాంటి విశేషాలు కొన్ని. ఎస్ఎంఎస్ లు లేని రోజుల్లో ఒక కార్డు ముక్కకి ఎంత విలువ ఉండేదో ఇదివరకటి తరానికి తెలిసిన ముచ్చటే. ఎన్నో ఉత్తరాలు... ఎన్నెన్నో విశేషాలను చేరవేసేవి, మంచి చెడుల సమాచారాన్ని బంధుమిత్రుల నుంచి మోసుకొచ్చేవి ఉత్తరాల బట్వాడా ద్వారానే నిర్వహణంగా జరిగేవి. అయితే తపాలా శాఖ ఇటీవల కాలంలో బీమా వంటి ఇతర సేవలను ప్రారంభించింది. అయితే ఎన్ని అదనపు సేవలు ఉన్న.. తపాలా శాఖ అంటే టక్కున స్ఫురించేవి " ఉత్తరాలే '.తపాలా దినోత్సవం. కొంతమంది సింపుల్గా పోస్ట్ దే అని పలుకుతుంటారు. కానీ ఆ పోస్ట్ దే అద్దంలో కూడా " లేఖకు ' సంబంధించిన అనే అర్థం ఆ పోస్ట్ దే అనే అర్థంలోనే కనిపిస్తుంటుంది. ఇప్పుడున్న తరంవారు - అప్పుడున్న "ఆ లేఖ తరం- ఆ కాలం నుండి వచ్చిన వారే. అలనాటి స్మృతుల్లో లేఖలకు ప్రత్యేక స్థానం ఉంది. కానీ ఇప్పుడున్న టెక్నాలజీ కాలాన్ని కాస్తంత పక్కకు పెట్టి చూస్తే ఇప్పుడున్న కాలం కంటే ముందు కాలంలో లేఖల కాలం హవానే కొనసాగిందని ఇది అందరికీ తెలిసినదే. ఎంత దూరంలో ఉన్నా దగ్గరగా ఉండి మాట్లాడేటట్లు లా అప్పట్లో లేఖల కాలం నడిచేది. " నేను క్షేమం - మీరు క్షేమమని తలుస్తాము వంటి మనిషి చేతిరాతతో మనసు కబుర్లతో ఇంటిల్లిపాది బాంధవ్య పలకరింపు మాటలతో మనసు పంచుకునే కబుర్లను చేరవేసుకుని వారు. మనసుకు దగ్గరైన వారు దూరంగా ఉన్నప్పుడు - మూగబోయిన భావాలు అల్లే అక్షరం మాలికే లేఖ!! ఉత్తరం కోసం చూసే ఎదురుచూపులో ఆప్యాయత- పంపించే ఉత్తరంలో ఎనలేని అనుబంధం పంచుకోవడం లు వంటివి ఏనాడో కనుమరుగయ్యాయి. కానీ ఉత్తరం అంటే - చెదరని మధురమైన జ్ఞాపకం అని అర్థం. ఇంటర్నెట్- మొబైల్ ఫోన్ల విస్తరించడంతో ఈ రోజుల్లో మనోభావాలను పంచుకొని లేఖలు పూర్తిగా కనుమరుగైపోయాయి అని చెప్పుకోవాలి. ఎందుకంటే మనిషి చెప్పే మాటలు కంటే మనసు పలికే భావాలు మధురంగా ఉంటాయంటారు. అంతరంగాల మధ్య ప్రేమను పెంచుతాయి అంటారు. మన అనుకున్న వారిని మరింత దగ్గర చేస్తాయి. మనసు విప్పి మాట్లాడే మాటలు కంటే మనోభావాలకే బలం ఎక్కువ ఉంటుందని దీని అర్థం. అయితే నేటి ఆన్లైన్ యుగంలో లేఖల ప్రాధాన్యం లేనట్లు లా కనిపించినప్పటికీ. పోస్టల్ సిబ్బంది చేసే చేస్తున్న సేవలను గుర్తించడానికి - ఈ రోజును" తపాల దినోత్సవం గా ' జరుపుకోవడం గా కనిపిస్తుంటారు. పోస్టల్ సర్వీస్ లు లేకపోతే - ఆర్థికంగా నష్టమే కాదు, కానీ తపాల శాఖ వీరి విధుల్లో వీరికి ఎమోషనల్ గా ఎలాంటి ఇబ్బంది పడే పరిస్థితులు లాంటివి ఉన్నా సరే ఎలాంటి అడ్డంకులు ఎదురైనా సరే ఉత్తరాలను చేరవేయడంలో వీరి పోస్టల్ విధులను నిర్వర్తించడంలో ఎలాంటి అలసత్వం చూపని పోస్ట్ మ్యాన్స్ అందరికీ.... తపాలా దినోత్సవం శుభాకాంక్షలు.

# అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలింఖానా169వ వార్షికోత్సవం





అమలాపురం అక్టోబర్ 09 (అఖండభూమి): అమలాపురం స్థానిక మహిపా ల వీధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలింఖానా గురువు అబ్బిరెడ్డి మల్లేష్ ఆధ్వర్యంలో చెడి తాలింఖానా సన్నాహక ప్రదర్శ న నిర్వహించారు.యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని చెడి తాలింఖానాలో భాగమైన కర్రసాము,కత్తిసా ము,మెనుబాణం,బంతుల కర్రలు,బంతుల తాళ్లు,లేడి కొమ్ములు,మార్వాడి కొమ్ముల తో విన్యాసాలు ప్రదర్శించారు, మల్లేష్ కళ్ళకు గంతలు కట్టుకు ని ఒక మనిషి పొత్తికడుపు మీద అరటికాయలు,బీరకాయలు,సొరకాయలు,దోసకాయలు, కొబ్బరికాయలు ఒక్క వేటుతో నరికి ఈ విద్యను చేసి చూపించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మా ముత్తాత ఈ చెడీ-తాలింఖానా వీర విద్య ఆది గురువు అమ లాపురం పట్టణం మహిపాల వీధికి చెందిన రైతుబిడ్డ అబ్బిరెడ్డి రామదాసు (1వ తరం)1856 లో ఈ వీరవిద్య కు అంకురార్పణ చేసి.తాను నేర్చుకున్న విద్యను ఎందరికో తర్ఫీదు ఇచ్చారు,తరువాత మా తాత అయిన అబ్బిరెడ్డి నరసింహారావు (2వ తరం) తన తండ్రి ఆశయాలుకు అను గుణంగా ఈ విద్యను ప్రోత్స హిస్తూ ఈ ఉత్సవాలను దిగ్వి జయంగా ముందుకు కొనసాగించారు.అలాగే ఈ చెడీ- తాలింఖానా విద్యని మా నాన్న ఆంధ్రరత్న అబ్బిరెడ్డిరామదాసు (3వతరం)కి వారసత్వంగా నేర్పించారని.ఆయన ఈ అరు దైన వీర విద్యను ప్రదర్శిస్తూ దాదాపు ఐదున్నర దశబ్దాలు (అర్థ శతాబ్దం) పాటు చెడీ- తాలింఖానా ఉత్సవాల ఖ్యాతి ని పెంపొందించుతూ ఈ వీర విద్యకు తగిన గుర్తింపు తీసుకు వచ్చారని.రాష్ట్ర వ్యాప్తంగా ప్రాముఖ్యం పొంది ఆంధ్రరత్న బిరుదుని కూడా సొంతం చేసుకున్నారని.ఎన్నో ప్రశంస పత్రాలు అందుకున్నారని.ఈ విద్యని ప్రస్తుతం నేను(4వ తరం) వారసత్వంగా నేర్చుకుని అమెరికాలో ఉంటున్న ప్రతి సంవత్సరం దసరాకి వచ్చి వీర విద్య ప్రదర్శించి ఈ ఉత్సవాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నా ను.ప్రస్తుతం169 వ వార్షికోత్స వ విజయదశమి ఉత్సవాలు అక్టోబర్ 12వ తారీఖున ప్రద ర్శింపబడతాయి.ఈ కార్యక్ర మంలో బండారు రామ్మోహన్ రావు, దూడల ఫణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు...

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్...




అమలాపురం అక్టోబర్ 09 (అఖండభూమి): ఉపాధి హామీ పథకంలో భాగం గా గ్రామసభ ఆమోదం పొంది పరిపాలన అనుమతులు లభించిన పనులన్నింటికి అక్టోబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాలలో ప్రజాప్రతిని ధులచే భూమి పూజ నిర్వహిం చి పనులను ప్రారంభించే దిశ గా చర్యలు చేపట్టాలని అధికా రులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం అమ లాపురం కలెక్టరేట్లో పల్లె పండు గ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహణ, ఎస్ డబ్ల్యు పిసి షెడ్ల కు మరమ్మ త్తులు నిర్వహణ, పంచాయతీ లలో డంపింగ్ యార్డ్లకు స్థలా ల గుర్తింపు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి సమీక్షించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం కింద ఆగస్టు 23న రాష్ట్రవ్యా ప్తంగా అన్ని పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించి గుర్తిం చిన పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమం చేపట్టిందని. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పరిపాలన అనుమతు లు పొందిన పనులకు ప్రజా ప్రతినిధులచే భూమి పూజ నిర్వహించి పనులు ప్రారం భించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో 315 పంచాయతీల పరిధిలో 54 కోట్ల 30 లక్షల రూపాయల ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో 766 పనులకు పరిపాలల అనుమ తులు ఇచ్చామన్నారు. వీటిలో సిసి రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యు బి ఎం రోడ్లు, సీసీ డ్రైన్లు, ప్రహ రీ గోడలు, పశువుల కోసం గోకులాలు తదితర పనులు ఉన్నాయన్నారు.వీటిలో అత్య ధికంగా 50 కోట్ల 3 లక్షల రూపాయలతో 84.17 కిలోమీ టర్ల మేర జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిపాలన అను మతులు మంజూరు చేశామ న్నారు. జిల్లాలో పరిపాలన అనుమతులు లభించిన పను లన్నింటినీ సంబంధిత నియోజ కవర్గాలలో ప్రజా ప్రతినిధుల షెడ్యూల్ ముందస్తుగానే తీసు కొని ఆయా తేదీలలో ప్రజా ప్రతినిధులచే పనులు ప్రారం భించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సంక్రాంతి లోపు ప్రారంభించిన పనులన్నింటినీ పూర్తి చేయాల న్నారు.ప్రారంభించిన ప్రతి పనిని పి ఆర్ వన్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఉపాధి హామీ,జిల్లా పరిషత్, ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీలలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, పూర్త యిన పనుల వివరాలను తెలుపుతూ ప్రతి గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాలలో సిటిజ న్ ఇన్ఫర్మేషన్ బోర్డులను అధి కారులు ఏర్పాటు చేయాల న్నారు.పంచాయతీల్లో టాం. టాం. నిర్వహించి గ్రామ ప్రజలం దరికీ చేస్తున్న పనుల గురించి తెలిసేలా చర్యలు చేపట్టాల న్నారు.ఇసుక సిమెంటును ముందుగానే ప్రొక్యూర్ చేసు కుని అందుబాటులో ఉంచుకో వాలన్నారు. జిల్లాలో పనిచే స్తున్న ఎస్డబ్ల్యుపిసి షెడ్యూల్ వివరాలు అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.పూర్తి స్థాయిలో ఎస్ డబ్ల్యు పిసి షెడ్యూలు పనిచేసేలా అధికా రులు చర్యలు తీసుకోవాలన్నా రు.రహదారుల వెంబడి ఉన్న చెత్త కుప్పలను తొలగించేలా మున్సిపల్ పంచాయతీ అధి కారులు చర్యలు చేపట్టాలన్నా రు. కొన్ని గ్రామపంచాయతీల లో చెత్తను వేసేందుకు డంపింగ్ యార్డు లేని నేపథ్యంలో ఏ ఏ గ్రామపంచాయతీలలో డంపిం గ్ యార్డులకు స్థలాలు అవస రం ఉందో నివేదిక సమర్పించా లని పంచాయతీ అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో పీడీ డ్వామా మధు సూదన్, డిపిఓ శాంత లక్ష్మి, ఎస్ ఈ పి ఆర్ రామకృష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా మైన్స్ అధికారి అశోక్ కుమార్,ఎంపీడీవోలు, పిఓపిఆర్డీలు,ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసం సరస్వతీ దేవి పూజ



నాతవరం అక్టోబర్ 9 అఖండ భూమి: అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మండల కేంద్రంలో తాండవ కాలువ గట్టున వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద నవరాత్రుల సందర్భంగా అక్టోబర్ 9 బుధవారం సామూహిక అక్షరాభ్యాసం సరస్వతీ దేవి పూజ తెలుపు రంగు చీర బంగారం అంచు గోధుమ నూక ప్రసాదముతో అమ్మవారి కి పూజా కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులతో నిర్వహించబడినది. 10 10 2024 లక్ష్మివారం కనకదుర్గ అమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ వారిచే భవానీలకు భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో భక్తులు విచ్చేసి అమ్మవారి ప్రసాదం స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## సరస్వతి దేవి అవతారంలో కొలువైన కనకదుర్గమ్మ

### ఆలయ ధర్మకర్త ఎంవివి ప్రసాద్

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 9: కొయ్యూరు మండలకేంద్రంలో గల కనకదుర్గమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి నవరాత్రులలో ఏడవ రోజు సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు నవరాత్రులు ప్రారంభం నుండి నలుమూలల నుండి వచ్చే భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది 7వ రోజు ఆలయ ధర్మకర్త ఎం వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో భవాని భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అని శెట్టి చిరంజీవి మాకాడ బాలరాజు మేడిపోయిన చిన్న అనిశెట్టి నాగేశ్వరరావు రాజశేఖర్ తదితరులు ఆధ్వర్యంలో గరగలతో ఘనంగా మేల తాళాలతో ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవానీ భక్తులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాతవరం తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్



నాతవరం అక్టోబర్ 9 అఖండ భూమి: అనకాపల్లి జిల్లా నాతవరం మండలం తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ ఈయన గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి తాసిల్దారుగా పనిచేసే తాసిల్దారీలు బదిలీల్లో భాగంగా మాకవరపాలెం తాసిల్దారు అరకు వెళ్లి కి బదిలీ అవగా బుధవారం నాతవరం మండల్ తాసిల్దారిగా నూతన బాధ్యతలు చేపట్టానని ప్రజలందరికీ నిరంతరం అందుబాటులో ఉండి పనిచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ పిల్లలకు ఇంటర్నెట్

### దసరా సెలవులకు....

### ఇంటర్న్షిప్ ప్రోగ్రాం....





అమలాపురం అక్టోబర్ 09 (అఖండభూమి): జ్యోతి ఎలక్ట్రానిక్స్ ట్రాన్స్ఫార్మ్ తయారీ విధానంలో ప్రత్యేక శిక్షణలో మెలుకులు పొందుతు న్న అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు దడాల ప్రభుతేజ,మేడిశెట్టి రాజేష్, మట్టపర్తి భానుచరణ్ తేజ,చెల్లి పవన్ మణికంఠ, నక్కా మదన్ శిక్షణ పొందు తుండగా జిల్లా గర్ల్స్ చైల్డ్ అధికారి ఎం ఈ కే భీమారావు సందర్శించి విద్యార్థులను అభినందించారు రాబోయే రోజుల్లో గవర్నమెంట్ ఉద్యోగ విషయంలో గానీ ప్రైవేటు సెక్టార్లో పొందే ఉద్యోగాలు విషయంలో గానీ ప్రత్యేకంగా వృత్తివిద్య అవసరత గురించి ఎలక్ట్రానిక్స్, హార్డ్వేర్, కోర్సు ద్వారా అనేక లాభాలు ఉంటా యని వివరించారు. అనాత వరం నుండి విద్యార్థులు ప్రతిరోజు శిక్షణ తీసుకోవడానికి వెళ్లి వస్తుండగా ఒకేషనల్ ట్రైనర్ ఎం. ప్రవీణ్ విద్యార్థుల కు తోడుగా ఉంటున్నారు.ఈ కార్యక్రమంలో ఐసక్ట్ కోఆర్డినే టర్ ఎం భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

# పండగ సీజన్ వేళ దిగివస్తున్న వెండి స్వల్ప ఊరటనిచ్చిన పసిడి నేటి ధరలు ఎలా ఉన్నాయంటే





దసరా పండగ వస్తుందంటే చాలు ఎక్కువ మంది బంగారం, వెండి కొనాలనే ఆసక్తి ఉంటుంది. మహిళలు బంగారం నగలు కొనే సంప్రదాయాన్ని పాటిస్తారు. దసరా నవరాత్రులు మొదలయ్యాయి. ఈ పండగ సీజన్‌లో బంగారానికి, వెండికి డిమాండ్ ఉన్నా.. మరోవైపు ధరలు పెరుగుతూ ఆకాశాన్ని తాకుతున్నాయి. గత రెండు నెలలు నుంచి పసిడి ధరలు పైపైకి పోతూనే ఉన్నాయి. రూపాయి విలువ రోజు రోజుకూ క్షీణించడం డాలర్ విలువ బలపడంతో బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తున్నాయి. నేడు, బంగారం , వెండి ధరలలో హెచ్చుతగ్గులు కనిపించాయి. అయితే రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు తెలుగు రాష్ట్రాలతో సహా వివిధ ప్రాంతాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన హైదరాబాద్ సహా విజయవాడ, విశాఖ పట్నంలో 22 క్యారెట్ల బంగారం రూ. 10 మేర తగ్గి ప్రస్తుతం 10. గ్రాముల బంగారం ధర రూ. 70,990వద్ద ఉంది. 24 క్యారెట్స్ ప్యూర్ గోల్డ్ రేటు కూడా రూ. 10 మేర తగ్గి 10 గ్రాములకు రూ. 77,440లు వద్ద కొనసాగుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10. గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల రూ. 71,350 వద్ద ఉండగా.. 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ధర రూ. 77,100 వద్ద కొనసాగుతోంది.

**వెండి ధర:** బంగారం తర్వాత అత్యధికంగా కొనుగోలు చేసే లోహం వెండి. గత 10 రోజులుగా వెండి ధరలు గరిష్టంగానే కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర కేజీ లక్ష లోపు అంటే రూ. 97 వేలు ఉండగా.. హైదరాబాద్ నగరంలో మాత్రం లక్ష దాటింది. తాజాగా హైదరాబాద్ లో కిలో వెండి ధర రూ. 1,03,000లుగా కొనసాగుతోంది.అయితే ఈ బంగారం, వెండి ధరలు స్థానిక పన్నులను బట్టి.. వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందుకనే పసిడి, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి.

# సూపర్ కలర్ ఆప్షన్‌తో నయా వేరియంట్ రిలీజ్ చేసిన టీవీఎస్ ధరెంతో తెలుసా



భారతదేశంలో ఇటీవల కాలంలో బడ్జెట్ బైక్స్ అమ్మకాలు జోరందుకున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు తమకు అనువుగా ఉండే బైక్స్ కోసం సెర్చ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ బైక్స్‌ను రిలీజ్ చేస్తున్నాయి. హొండా, హీరో, టీవీఎస్ వంటి కంపెనీలు బడ్జెట్ బైక్స్ అమ్మకాల్లో రికార్డులు సృష్టిస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ టీవీఎస్ మోటర్ తన బడ్జెట్ బైక్ అయిన రేడియన్‌లో కొత్త బేస్ వేరియంట్‌ను రిలీజ్ చేసింది. ముఖ్యంగా కొనుగోలుదారులకు సరసమైన ధరలో ఉండేలా ఈ బేస్ వేరియంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. టీవీఎస్ రేడియాన్ ఇప్పుడు ఆల్-బ్లాక్ కలర్ ఆప్షన్లో అందుబాటులో ఉంది. ఈ బైక్ ధర రూ. 58,880 (ఎక్స్-షోరూమ్). ఇది బైక్ వెర్షన్ కంటే రూ. 2,525 తక్కువగా ఉంది. ముఖ్యంగా బేస్ వేరియంట్ మిడ్-టైర్ మోడల్ కంటే రూ. 17,514 తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో టీవీఎస్ రేడియాన్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.కొత్త బేస్ మోడల్ కాంట్రాస్ట్ కోసం బ్రాంజ్ ఇంజిన్ కవర్తో ఆల్-బ్లాక్ పెయింట్ స్కీమ్‌తో వస్తుంది. ఇంధన ట్యాంక్, సైడ్ ప్యానెల్స్‌పై టీవీఎస్ రేడియాన్ బ్రాండ్ వస్తుంది. ఈ అప్‌డేట్స్ కాకుండా ఈ బైక్ సరికొత్త డిజైన్‌తో ఫుల్ బ్లాక్ షేడ్‌తో సహా మొత్తం ఏడు రంగు ఎంపికలతో వస్తుంది. టీవీఎస్ రేడియాన్ బైక్ 109.7 సీసీ ఎయిర్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్ 7,350 ఆర్‌పీఎం వద్ద 8.08 బీహెచ్‌పీ, 4,500 ఆర్‌పీఎం వద్ద 8.7 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.4 స్పీడ్ గేర్బాక్స్‌తో వచ్చే ఈ బైక్ సింగిల్ క్రెడిల్ ట్యూబ్యులర్ ఫ్రేమ్‌పై నిర్మించారు. టీవీఎస్ రేడియాన్ టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్స్, ట్విన్ రియర్ షాక్స్ వినియోగదారులను అమితంగా ఆకర్షిస్తాయి. ఈ బైక్ 10-లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో వస్తుంది. ఈ బైక్ డ్రమ్ వేరియంట్ బరువు 113 కిలోలు ఉంటే డిస్క్ వేరియంట్ బరువు 115 కిలోలు ఉంటుంది. ఈ బైక్ 180 మిమీ గ్రౌండ్ క్లియరెన్స్‌తో ఆకట్టుకుంటుంది. అందువల్ల రోజువారీ ప్రయాణాలకు అనుకూలంగా ఉంటుంది. బేస్ వేరియంట్లో 130 మిమీ ఫ్రంట్ డ్రమ్ బ్రేక్ ఉంటుంది. టాప్ మోడల్లో 240 మిమీ ఫ్రంట్ డిస్క్ లభిస్తుంది. వెనుక బ్రేక్ సెటప్ అన్ని వేరియంట్లలో 110 ఎంఎం డ్రమ్‌తో వస్తుంది. ఈ బైక్ 18 అంగుళాల అల్లాయ్ వీల్‌పై రన్ అవుతుంది. అంతేకాకుండా కంబైన్డ్ బ్రేకింగ్ సిస్టమ్ ఆకట్టుకుంటుంది. అలాగే కలర్ ఎల్‌సీడీ స్క్రీన్, యూఎస్‌బీ పోర్ట్స్ ఈ బైక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

# అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



## కర్నూలు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు

**కర్నూలు ప్రతినిధి అక్టోబర్ 09 (అఖండ భూమి) :** శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం కాలువ బుగ్గ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వి.ప్రసాద్ పై అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ.. శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం 190 ఎకరాల భూమిలో గ్రీన్కో సోలార్ హై వోల్టేజ్ పవర్ టవర్స్ ఆరు నుంచి ఏడు సెంట్ల స్థలంలో నిర్మించారు ఎంత డబ్బు చెల్లిస్తున్నది అలా మొత్తం భూమిలో ఎన్ని టవర్స్ ఉన్నాయి వాటిపై విచారణ జరిపించాలని బిజెపి ఓబీసీ మోర్చా విజ్ఞప్తి చేశారు అలాగే గత ఆరు సంవత్సరాల నుండి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వి ప్రసాద్ విధులు నిర్వహిస్తున్నాడు అతనిపై అనేక అవకతలకు పాల్పడ్డారని అలాగే ప్రతి శివరాత్రి ఉత్సవాలకు సందర్భంగా ఆట బొమ్మలు మరియు దేవస్థానం నందు వివాహాలకు పెళ్లిళ్లకు ఫంక్షన్ హాల్ ఎందుకు వచ్చే ఆదాయంపై మరియు షాపుల నుండి 50 లక్షల రూపాయలు ఆదాయం వస్తున్నది మరియు శ్రీ కాలువబుగ్గ దేవస్థానం భూములు సర్వేనెంబర్431/%ట% రిజిస్ట్రేషన్ చేసుకున్నారు గతంలో శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయానికి హుస్సేనాపురం గ్రామీణ బ్యాంకు ఒకే అకౌంట్ ఉండేది కానీ కె.వి ప్రసాద్ వచ్చిన తర్వాత 2018 19 కాలంలో మరో కొత్త అకౌంట్ ఓపెన్ చేసి గత ఆరు సంవత్సరాల నుంచి భక్తులు ఇచ్చిన విరాళం కావచ్చు దేవుడి హుండీ ఆదాయము మరియు శివరాత్రికి వచ్చే ఆదాయాన్ని మరియు గ్రీన్కో ఇచ్చిన చెక్కులను కూడా ఈ వ్యక్తిగత ఖాతా నందు వేసుకుని తన వ్యక్తిగతంగా వాడుకున్నాడు వీటన్నిటిపై విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది

**చామకూర వీరప్ప భారతీయ**

జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ ఓబీసీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ సోమశేఖర్ రెడ్డి నేషనల్ హార్టికల్చర్ బోర్డు మెంబర్ మురళి నాయుడు ఓబీసీ మోర్చా స్టేట్ ప్రధాన కార్యదర్శి రవితేజ బిజీవైఎం ఉపాధ్యక్షులు మదనమోహన్ ఆచారి బిజెపి ఉపాధ్యక్షులు రాఘవేంద్ర సోషల్ మీడియా బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అల్లవరంలో పొలం పిలుస్తుంది



**అల్లవరం అక్టోబర్ 9 (అఖండ భూమి) :** అల్లవరం మండలం యెంట్రు కోన గ్రామంలో తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాస్ (గ్రామ సర్పంచ్) అధ్యక్షతన రైతు సేవ కేంద్రం వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు మండల వ్యవసాయ అధికారి నందుల వీర వెంకట సత్యనారాయణ విచ్చేసి రైతులకు పొలం బడి కార్యక్రమం వివరించారు.గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు విత్తనం ఏచిన దగ్గర నుంచి రైతులు ధాన్యం అమ్మే వరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు భరోసా గా విత్తనా లు, పురుగు మందులు, ఎరువులు సబ్సిడీ రూపంలో ఇస్తుందని రాబోయే రోజులలో రైతును ప్రభుత్వం ధాన్యం రేటు పెంచి అన్ని విధాలా ఆదుకుంటుదని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి గ్రామ కమిటీ అధ్యక్షులు,నాయకులు, పంచా యతీ పాలకవర్గం సభ్యులు ఫిషరీ డిపార్ట్మెంట్, పశు శాఖ సిబ్బంది,ఉద్యాన సహాయ కులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామంలో అధికం గా రైతులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న మోపిదేవి వెంకటరమణ



**బాపట్ల క్రైమ్ బ్యూరో అక్టోబర్ 9 (అఖండ భూమి) :** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ తీర్థం నీ వైఎస్ఆర్సిపి మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ బుధవారం పుచ్చుకున్నారుజి ఆయనతోపాటు బీదా మస్తాన్ రావు పుచ్చుకున్నారుజి.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం





**పత్తికొండ అక్టోబర్ 9(అఖండభూమి):** కన్న తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను చూడ డానికి వచ్చి తిరిగి ఉద్యోగంలో చేరడానికి వెళ్తూ బుధవారం మార్గమధ్యంలో యువకు డు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి ఆలూరు నియో జకవర్గం పరిధిలోని పెద్దహొతూరు గ్రామా నికి చెందిన నాప గోవిందు కుమారుడు నా ప సాయి బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.అయితే గత15 రోజుల క్రితం తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను చూడ డానికి స్వగ్రామం పెద్దహొతూరుకు వచ్చా డు.స్వగ్రామంలో పనులు ముగించుకొని ఉ ద్యోగం నిమిత్తం తిరిగి వెళుతుండగా పత్తి కొండ పట్టణ శివారులోని కే జి ఎన్ ఫంక్షన్ హాల్ దాటిన తర్వాత పత్తికొండ- గుత్తి జా తీయ రహదారిలో జగనన్న కాలనీకి దగ్గర లో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సాయి ఆటు నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడిక క్కడే మృతి చెందాడు.ఈ మేరకు పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నారు.

# ఉపాధి అభివృద్ధి పనుల ప్రణాళికలు రూ పొందించండి




**అక్టోబర్ 9 (అఖండ భూమి) :** అక్టోబర్ 14 నుండి ఉపాధి పల్లె పండుగ- పల్లె వారోత్సవాలు.ఏపీ డి పకీరప్ప పత్తికొండఅక్టోబర్ 9(అఖండభూమి)ఉపాధి హామీ పథకంలో 200 రోజుల అభివృద్ధి ప నుల ప్రణాళికలను రూపొందించాలని ఏపీ డి పకీరప్ప కోరారు.బుధవారం స్థానిక ఎంపీ పీ సమావేశ భవనంలో ప్రతి బుధవారం లా గే ఏపీఓ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఉపాధి సి బ్బందికి సమావేశం నిర్వహించారు.ఈ సం దర్భంగా ఏపీడి పక్కీరప్ప మాట్లాడుతూ ఈ నెల14 నుండి 20 -పల్లె వారోత్సవాలు ప్రతి గ్రామంలో విజయవంతంగా నిర్వహించాల న్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వ హిస్తున్న పనులను ఎప్పటికప్పుడు పరిశీ లించి కూలీలకు వేతనం అందేలా ప్రతి ఒక్క రు కృషి చేయాలి అన్నారు.హార్టికల్చర్ లో ఉన్న రైతులకు మొక్కలు బతికేలా చూసు కుంటే ఉపయోగం ఉంటుందని వారికి ఎప్ప టికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. 200 రోజుల అభివృద్ధి ప్రణాళికలను ప్రతి ఒక్కరూ రూపొందించుకొని అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్య క్రమంలో ఈసీ జిలాన్ భాష,శానిటరీ సూప ర్వైజర్ రత్నం,టెక్నికల్ అసిస్టెంట్లు గోపాల్ నాయక్, హేమ్లా నాయక్, మహేష్, కృష్ణ మూర్తి, నారాయణ క్లస్టర్ టి ఏ వెంకప్ప, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవిగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు



**పత్తికొండ అక్టోబర్9(అఖండ భూమి):** పత్తి కొండ పట్టణంలోని స్థానిక పాతపేటలో అతి పురాతన ఆలయంలోశ్రీ కన్యకా పరమేశ్వరి మాత దేవాలయం దేవీశరన్నవరాత్రుల్లో భా గంగా కన్యకాపరమేశ్వరి మాత వాగ్దేవి అ లంకరణలో దర్శనమిచ్చారు.శరన్నవరాత్రు ల సందర్భంగా బుధవారం ఉదయం తెల్ల వారుజామున నాలుగు గంటల నుండి అ మ్మవారి కార్యక్రమాలు మొదలయ్యాయి అ మ్మవారి అభిషేకం పూజకార్యక్రమాలు అ నంతరం అమ్మవారికి పార్వతిదేవి అలంక రణ అనంతరం అమ్మవారు ప్రజలకు దర్శ నమిచ్చారు.ఈ కార్యక్రమాలన్నీ ఆలయ అ ర్చకులు శ్రీకాంత్ స్వామి ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అమ్మవారి శరన్నవరాత్రుల ను ఆలయ కమిటీ నిర్వాహకులు ఈర్లదిన్నె రమేష్ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఈర్లదిన్నె రమేష్ మాట్లాడుతూ పత్తికొండ పట్టణ ప్రజలు శ్రీమాత్ కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రులను ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకున్న వారి ఇంటసిరుల పంట కు రిపించడం జరుగుతుందని అందుచేత భక్తా దులు విరివిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన తెలియజేశారు. సాయంత్రం ఐదు గంటల నుండి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహిం చుకుని అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదా లను తీసుకొని వెళ్లారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్యవైశ్య సంఘం సభ్యులు చె క్క గోపాల్,చిత్రాల శేఖర్,అమరావతి సు మంత్,దూదేకొండ కృష్ణయ్య గోపి, తదితరు లు పాల్గొన్నారు.

# జీపీఎఫ్ వడ్డీ రేటు యథాతథం కానీ ఈపీఎఫ్ కంటే బోలెడన్ని ప్రయోజనాలు



భారతదేశంలోని ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ అంటే పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. ముఖ్యంగా ఉద్యోగులు రిటైర్ అయ్యాక ఈ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా పింఛన్ ఇస్తారు. అయితే భారతదేశంలోని ప్రభుత్వ ఉద్యోగులకు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ అందుబాటులో ఉంటే, ప్రైవేట్ ఉద్యోగస్తులకు ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ అందుబాటులో ఉంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ జనరల్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేటును 17వ త్రైమాసికానికి కూడా 7.1 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. 2024-2025 సంవత్సరంలో జనరల్ ప్రావిడెంట్ ఫండ్, ఇతర సారూప్య ఫండ్‌లకు సబ్‌స్క్రైబర్‌ల క్రెడిట్‌పై జమ అయినప్పుడు 7.1 శాతం (ఏడు పాయింట్ వన్ శాతం) వడ్డీని తీసుకుంటారని ఇటీవల ప్రకటించారు. ఈ విధానం అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు అమల్లో ఉంటుందని ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. ఈ నేపథ్యంలో జనరల్ ప్రావిడెంట్ ఫండ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.జీపీఎఫ్ వడ్డీ రేటు వర్తించే ఇతర ప్రావిడెంట్ ఫండ్‌లు సాధారణ భవిష్య నిధి (కేంద్ర సేవలు) కాంట్రిబ్యూటరీ

# ఔట్సోర్సింగ్.. కాంట్రాక్ట్ లెక్చరర్స్ కు చీకటి దసరా..

## నాలుగు నెలలుగా అందని వేతనాలు.. దసరా పండుగ జరుపుకోలేని దుస్థితి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 09 (అఖండ భూమి):** ప్రభుత్వ కళాశాలల్లో ఔట్సోర్సింగ్. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న లెక్చరర్స్ కు గత నాలుగు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. హిందువుల్లో పెద్ద పండుగ అయిన దసరా పండుగ జరుపుకోలేని గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇంతవరకు కుటుంబంతో వెళ్లి దసరా షాపింగ్ కూడా చేయలేదని వాపోతున్నారు. గత ప్రభుత్వం దసరాకు ముందే ఔట్సోర్సింగ్. కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు వచ్చేవని. జూన్లో ప్రారంభమైన విద్యా సంవత్సరం నుండి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని. ఇంటి అద్దెలు. పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించడానికి కష్టంగా మారిందని. చేసిన అప్పులు తీర్చలేక. బయటికి చెప్పుకుందామంటే ఔట్సోర్సింగ్. కాంట్రాక్ట్ ఉద్యోగులను తీసివేస్తారని చెప్పుకోవడానికి జంకుతున్నారు. గత 30న. వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు. స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన ఇంతవరకు వేతనాలు రాలేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులకు వేతనాలను ఇవ్వాలని కోరుతున్నారు.

# బాబోయ్ మండల కేంద్రంలో ప్రారంభమైన జెండా ఉత్సవాలు



**కామారెడ్డి జిల్లా రాజంపేట అక్టోబర్ 09 (అఖండ భూమి):** జిల్లాలోని రాజంపేట మండల కేంద్రంలో విజయ దశమి సందర్భంగా గ్రామంలోని చావడి వద్ద గ్రామంలోని వివిధ పలు వృత్తుల వారు జెండాను ముస్తాబు చేస్తున్నారు. దసరా పండగ రోజు ఎగురవేసే జెండాను పటేల్ సత్యం, కాసం రాములు సారథ్యంలో గ్రామ కుల పెద్దల ఆధ్వర్యంలో జెండాను ముస్తాబు చేసి దసరా పండుగ రోజు జాతీయ జెండాను ఎగుర వేస్తారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల పెద్దలు, గ్రామ పని వాళ్ళు ఉన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559